ధాన్యం కొనుగోలులో ఇబ్బందుల్లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రాష్ట్ర సివిల్ సప్లయ్ కమీషనర్ డి.ఎస్‌చౌహాన్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిలను కోరారు. మంగళవారం వారిని ఎమ్మెల్యే నల్లగొండ జిల్లా కేంద్రంలో కలిసి మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఆయా మండలాల్లో నూతన ఐకేపీ సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా రైస్ మిల్లుల్లో రైతులకు తగిన గిట్టుబాటు ధర దక్కేలా చూడాలని, అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
బుధవారం | నవంబర్ 06 , 2024 | www.navatelangana.com

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా వినోద్

నవ తెలంగాణ-దామరచర్ల



సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా మలోతు వినోద్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దామరచర్ల లో సోమవారం ఆ పార్టీ మండల ఎనిమిదవ మహాసభ ఎర్రనాయక్ దయానంద్ కాజా మొహిద్దిన్ అధ్యక్షత న నిర్వహించారు. మాలోతూ వినోద్ నాయక్ ను రెండవ సారి మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆయన తోపాటు 15 మంది ని మండల కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ దామరచర్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉన్న సమస్యలను గుర్తించి, ఆ సమస్యలను పరిష్కారం అయ్యే అంతవరకు , రాజీలేని పోరాటాలు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపా నాయక్ కోటిరెడ్డి, ఎర్ర నాయక్ , దయానంద్, ఖాజా మొహిద్దిన్, సుభాని , విజయ్ , శ్రీను, వెంకటయ్య , వెంకటరెడ్డి ,మట్టయ్య దుర్గయ్య, శాంతమ్మ ,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవ తెలంగాణ- నకిరేకల్

ప్రభుత్వ విద్యారంగం బలోపేతం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పోరాటం చేస్తున్న తనకు ఉమ్మడి వరంగల్, ఖమ్మం,నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మరో అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులతో సమావేశమై ఓటు నమోదు చేసుకొని మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలతోపాటు,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా గొంతుకగా పని చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీగా శాసనమండలిలో తన వంతు పాత్ర పోషించి ఏండ్ల తరబడి జరగని ఉద్యోగోన్నతులు, బదిలీలు,నూతన ఉద్యోగాల కల్పన కోసం కృషి చేసినట్టు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, వారి సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి,మండల శాఖ అధ్యక్షులు టి.నర్సింహమూర్తి, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్, నాయకులు ఆర్.రాకేష్ కుమార్, బి.వేణుగోపాల్, వెంకన్న, ఎస్.సత్తయ్య, జయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

కేతెపల్లి : ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా పనిచేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు అవగాహన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈనెల 6వతేదీతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు గడువు ముగుస్తున్నందున అర్హులైన ఉపాధ్యాయులు అధ్యాపకులు తక్షణమే ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.శాసనమండలి సభ్యులుగా గత ఐదున్నర సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలతో,పాటు కస్తూరిబా గాంధీ (కె.జి.బి.వి.),మోడల్ స్కూల్, వివిధ యాజమాన్యాలలో నిర్వహిస్తున్న పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు నల్లగొండ నుండి హైదరాబాద్ వరకు నడక యాత్రతోపాటు ఎన్నో పోరాటాలు నిరసన దీక్షలు నిర్వహించి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు టి.నరసింహమూర్తి,రాగి రాకేష్ మండల శాఖ బాధ్యులు బచ్చుపల్లి మధు,పుణ్యమూర్తి జయసాగర్,కుర్మిళ్ళ శ్రీను,సాగర్ల సత్తయ్య,చక్రపాణి,ప్రజ్ఞాపురం వెంకన్న,హరికృష్ణ పాల్గొన్నారు.

శాలిగౌరారం : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. వరంగల్,ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటరు నమోదు, ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మోడల్ స్కూల్ వల్లాలలో ఆయన ప్రచారం నిర్వహించి, ఉపాధ్యాయులతో మాట్లాడారు. అర్హులైన ఉపాధ్యాయులు, అధ్యాప కులు ఆన్లైన్లో ఓటు నమోదు చేసుకోవాలన్నారు. మరోసారి అవకాశం ఇస్తే పెండింగ్లో ఉన్న ఉపా ధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, శాలిగౌరారం అధ్యక్షులు రాగి రాకేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడేరు రవికుమార్, ఆడిట్ కమిటీ సభ్యులు టి.నర్సింహ్మా మూర్తి , కేతేపల్లి ప్రధాన కార్యదర్శి జయసాగర్, నకిరేకల్ ప్రధాన కార్యదర్శి శ్రీను, చక్రపాణి, చినేని కిషోర్, రామకృష్ణా రెడ్డి, హరిక్రిష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమరానికి ఏర్పాట్లు షురూ

- ఇప్పటికే గ్రామాల వారీగా ఓటరు జాబితా రెడీ
- బీసీ గణన తర్వాతే రిజర్వేషన్లు ఖరారయ్యే అవకాశం
- గ్రామాల్లో నెలకొన్న పంచాయతీ ఎన్నికల సందడి

సంక్రాంతి పండుగకు ముందు గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో స్థానిక ఎన్నికల సమరానికి చకచక ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఇప్పటికే గ్రామాల వారీగా ఓటరు జాబితాలు అధికారులు సిద్ధం చేసి రెడీగా ఉంచారు. మూడు వారాలపాటు కులగణన జరుగుతున్న నేపథ్యంలో కుల గణన వివరాలు వచ్చిన వెంటనే గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోని జనవరి లోపు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు అధి కారులు పనులు ప్రారంభించారు. దీంతో గ్రామాల్లో అప్పుడే పంచాయతీ ఎన్నికల హడావిడి మొదలైంది.



నవతెలంగాణ- చండూరు

గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ(ఎం), సీపీఐ తదితర పార్టీల నాయకులు రాబోయే పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గెలుచుకునేందుకు ఇప్పటినుంచి ప్రయత్నాలు మొదలు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి పేరుతో ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు మాత్రం గతంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఎన్నికలలో గెలవడానికి ప్రయత్నిస్తున్నారు. బీజేపీ నాయకులు మాత్రం నరేంద్ర మోడీ జపం చేస్తూ ముందుకు సాగుతున్నారు. కమ్యూనిస్టు పార్టీల నాయకులు మాత్రం ప్రజా ఉద్యమాల ఊపిరిగా ముందుకు సాగుతూ ప్రజలను కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.

చండూరు మండలంలో ఓట్లు ఇలా ..

బంగారుగడ్డ గ్రామంలో మహిళలు 781,పురుషులు 789 మొత్తం 1570 మంది ఓటర్లు. శిర్దపల్లి గ్రామంలో మహిళలు 567, పురుషులు 557 మొత్తం1124 . తాస్కాని గూడెం గ్రామంలో మహిళలు 430, పురుషులు 432, మొత్తం 862 . 4,ఇడికూడా మహిళలు 538, పురుషులు 536, మొత్తం 1074 . పుల్లెంల గ్రామంలో మహిళలు 771, పురుషులు 713 మొత్తం 1484 . కొండాపురం గ్రామంలో మహిళలు 971, పురుషులు 932,మొత్తం1903. దోనిపాముల మహిళలు 1148, పురుషులు 1202, మొత్తం 2,350. నేర్మట గ్రామంలో మహిళలు 819, పురుషులు 874 మొత్తం 1693 . బంగారిగడ్డ గ్రామంలో మహిళలు 1055, పురుషులు 1082, మొత్తం 2137. తుమ్మలపల్లి గ్రామంలో మహిళలు 506, పురుషులు 459 మొత్తం 965. తిమ్మారెడ్డి గ్రామంలో మహిళలు 223, పురుషులు 224, మొత్తం 447 . గుండ్రపల్లి గ్రామంలో మహిళలు 709, పురుషులు 674, మొత్తం1383. ఉడతల పల్లి గ్రామంలో మహిళలు 773, పురుషులు 748, మొత్తం 1521 . పడమటి తాళ్ల గ్రామంలో మహిళలు 110, పురుషులు 121, మొత్తం 231 . కస్తాల గ్రామంలో మహిళలు 1058, పురుషులు 1085, మొత్తం 2143 . చొప్పరి వారి గూడెం గ్రామంలో మహిళలు 203, పురుషులు 195 మొత్తం 398. చామలపల్లి గ్రామంలో మహిళలు 637, పురుషులు 643 మొత్తం 1280 మంది ఓటర్లు ఉన్నారు.

గట్టుప్పల్ మండలంలో ..

వెల్మకన్నె గ్రామంలో మహిళలు 1100, పురుషులు 1063, మొత్తం 2163 మంది ఓటర్లు, కమ్మ గూడెం గ్రామంలో మహిళలు 270, పురుషులు 259, మొత్తం 529 . శేరి గూడెం గ్రామంలో మహిళలు 274, పురుషులు 255, మొత్తం 529 . తేరాట్ పల్లి గ్రామంలో మహిళలు 1182, పురుషులు 1228, మొత్తం 2356. గట్టుప్పలలో మహిళలు 2869, పురుషులు 2919 మొత్తం 5768 . నామాపురం గ్రామంలో మహిళలు 797, పురుషులు 786, మొత్తం 1583. అంతంపేట గ్రామంలో మహిళలు 1229, పురుషులు 1286, మొత్తం 2515 మంది ఓటర్లు ఉన్నారు.

నియోజకవర్గస్థాయిలో...

1, చౌటుప్పల్ లో పురుషులు 31988, మహిళలు 32387, మొత్తం ఓటర్లు 64376. నారాయణ పురం మండలంలో పురుషులు 19920, మహిళలు 19737 మొత్తం ఓటర్లు 39657. మునుగోడు మండలంలో పురుషులు 18735, మహిళలు 18815, మొత్తం ఓటర్లు 37550, చండూరు మండలంలో పురుషులు 17548,, మహిళలు 17666 మొత్తం ఓటర్లు 35215 ఉన్నారు. మర్రిగూడెం మండలంలో పురుషులు 17610,మహిళలు,18227 మొత్తం ఓటర్లు 30398 ఉన్నారు. నాంపల్లి మండలంలో పురుషులు 17610, మహిళలు 18227, మొత్తం ఓటర్లు 35838మంది ఉన్నారు. గట్టుప్పల్ మండలంలో పురుషులు 7796, మహిళలు 7721 మొత్తం15517 మంది ఉన్నారు. మొత్తం మునుగోడు నియోజకవర్గ స్థాయిలోను మహిళలు 128554, పురుషులు 129994, ఇతరులు 03, మొత్తంగా 258551మంది ఓటర్లు ఉన్నారు.



పెద్దబండలో ఐదు కుటుంబాలు సీపీఐ(ఎం)లో చేరిక

నవతెలంగాణ -క్లాక్‌టవర్

సీపీఐ(ఎం) చేస్తున్న ప్రజా పోరాటాల కు ఆకర్షితులై నల్గొండ పట్టణంలోని 20వ వార్డు పెద్దబండలో ఐదు కుటుంబాలు పార్టీలో చేరాయి. సోమవారం రాత్రి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్,బీజేపీ అమలు కు సాధ్యం కానీ హామీలను ఇచ్చి భ్రమలు కల్పించి ఓట్లు వేసిన తర్వాత ప్రజలను విస్మరించారని ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎర్రజెండా నిరంతరం పేదల పక్షాన కష్టజీవుల పక్షాన నికరంగా నిలబడుతుందన్నారు. ప్రపంచమంతా ఎర్రజెండా వైపు చూస్తుందని శ్రీలంక విజయంతో మరింత ఉత్సాహంతో ఎర్ర జెండా పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో కొత్త అశోక్, పాక పరమేష్ ,బోళ్ల బ్రహ్మయ్య ,తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు మాజీ కౌన్సిలర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ కోట్ల అశోక్ రెడ్డి 20వ వార్డు శాఖ కార్యదర్శి పాక లింగయ్య 20వ వార్డు మహిళా శాఖ కార్యదర్శి మేడిశెట్టి లింగమ్మ మన్నె శంకర్ నోముల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగర్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ

నవతెలంగాణ -నాగార్జునసాగర్



సాగర్ నందికొండ మున్సిపాలిటీ విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ నందు సీజ్ చేసిన వాహనాలు, స్టేషన్ రికార్డ్స్ , కేస్ ఫైల్స్ , పరిసరాల పరిశుభ్రత ను పరిశీలించారు. అనంతరం సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని ,వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఆయన వెంట నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ బీసన్న , విజయపురి టౌన్ ఎస్ఐ ఎస్ సంపత్, సిబ్బంది ఉన్నారు.

ఎల్ఈడీ లైట్స్ అందజేత

నవతెలంగాణ- చిట్యాల

పట్టణంలో జాతీయ రహదారి ఇరువైపులా ఉన్న విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు లేక ప్రజలు, వ్యాపారస్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు, జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ మంగళవారంమున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్‌కు 12 వేల విలువగల ఎల్ఈడీ లైట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్, లీగల్ సెల్ నియోజకవర్గం గుండాల నరేష్ గౌడ్, దేవేందర్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల అభివృద్ధియే లక్ష్యంగా పాలన

- ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ- దేవరకొండ

నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగిస్తుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలోని 68 మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 17 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నియోజక వర్గంలోని ప్రజలు ప్రమాదవశాత్తు బాధపడుతూ మెరుగైనా చికిత్స కోసం ప్రవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తోందన్నారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, పెద్ద మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కుతుందన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమాలు పథకాలు చేపట్టబోతున్నమని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నర్సింహా, మాజీఎంపీపీ జాని యాదవ్, మాజీ జెడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,బుజ్జి లచ్చిరాం నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,శిరందాస్ కృష్ణయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, నాగభూషణం,బాధ్య నాయక్,రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్, యుగంధర్ రెడ్డి,వైస్ ఎంపీపీ కాసర్ల వేంకటేశ్వర్లు, కొర్ర రాంసింగ్ నాయక్, కిన్నెర హరికృష్ణ,కొండల్ యాదవ్, బాబు రామ్ నాయక్,సుభాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీసీ నాయకుల మౌన ప్రదర్శన



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 3న పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో నిర్వహించిన బీసీ గర్జన సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మంగళవారం అధిక సంఖ్యలో కాంగ్రెస్ బీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి స్థానిక రాజీవ్‌చౌక్ వరకు నోటికి నల్ల రిబ్బన్లు ధరించి ప్రదర్శన నిర్వహించారు. బీసీగర్జన సభలో సీఎం రేవంత్‌రెడ్డిపై, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే పార్టీ అధిష్టానం స్పందించి మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ నాయకులు చిలుకూరు బాలు,పొదిల శ్రీనివాస్, గాజుల శ్రీను, రామలింగం, గుండు నరేందర్‌గౌడ్, బసవయ్యగౌడ్, బల్లూరు శ్రీను, చెనగాని యాదగిరి, బంటు లక్ష్మీనారాయణ, చాంద్‌పాషా, నాగలక్ష్మీ ఉబ్బపల్లికాశయ్య, అబ్దుల్లా, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద కాపర్తి దేవాలయ భూమికి సరిహద్దులు నిర్ణయిస్తాం

నవతెలంగాణ- చిట్యాల

మండలంలోని పెద్దకాపర్తి దేవాలయ భూమికి సరిహద్దులు నిర్ణయిస్తామని దేవాదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ బి.సుమతి, ఈవో అంబటి నాగిరెడ్డి అన్నారు. పెద్దకాపర్తి గ్రామంలోని అఖిలపక్షం ఆధ్వర్యంలో శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ , ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతుందని దానిని రక్షించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ మంగళవారం సంబంధితఅధికారులను గ్రామానికి పంపించారు. దేవాదాయ శాఖ డివిజన్ ఇన్‌స్పెక్టర్ బి.సుమతి, ఈవో అంబటి నాగిరెడ్డి గ్రామాన్ని సందర్శించి గ్రామస్తులు, రైతుల సమక్షంలో భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమిలో ఎలాంటి పనులు మట్టి తవ్వకాలు చేయకూడదని ,త్వరలోనే సరిహద్దులు నిర్వహించి కంచెను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అప్పటివరకు ఎలాంటి పనులు చేపట్టిన సంబంధిత వ్యక్తులపై ,వాహనాలపై చట్టపరంగా చర్యలు



తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు, రైతులు పొట్లపల్లి చిన్నస్వామి, పొట్లపల్లి నరసింహ, చేకూరి గణేష్, బాలగోని రాజు, ముద్దసాని రమణారెడ్డి, ఏర్పుల రాకేష్ ,మాచర్ల యాదగిరి, బత్తుల శ్రీరంగం, కురు సత్తయ్య, పున్న విష్ణు, ఏర్పుల దామోదర్, ఏర్పుల గణేష్, బండారు వెంకన్న, గుంటోజి నాగచారి, చిన్న లింగయ్య, కాటం సందీప్, ఏర్పుల తరుణ్, మోర అచ్చయ్య, పబ్బతిరెడ్డి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ- క్లాక్‌టవర్

మున్సిపాలిటీల్లో కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్‌పే, డైలీ వేజ్ తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులుభూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు మంగళవారం కొనసాగాయి. దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపల్ కార్పొరేషన్ లలో సుమారు 65 వేల మంది శానిటేషన్ ,వాటర్ సప్లై ,ట్రాక్టర్ డ్రైవర్ ,ఎలక్ట్రిసిటీ, డంపింగ్ యార్డ్స్ ,పార్కుల నిర్వహణ తదితర విభాగాలలో పనిచేస్తున్నారన్నారు. పర్మినెంట్ కనీస వేతనం రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ప్రభుత్వ సంక్షేమాలు, కార్మికులకు రక్షణ సదుపాయాలు కల్పించడం లేదన్నారు. అనేకమంది కార్మికులు పని చేస్తున్న సమయాల్లో ప్రమాదాలు జరిగి మరణిస్తున్నారన్నారు. మరణిస్తున్న కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్



పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, వృత్తి నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా డ్రైవర్లుగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లుగా కంప్యూటర్ ఆపరేటర్లుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీమ్, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ నాయకులు అద్దంకి నర్సింహ, కోట్ల అశోక్ రెడ్డి, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాలడుగు వెంకటేశం, కత్తుల పద్మ, నక్క సత్తయ్య, సంద భాగ్యమ్మ, దీనమ్మ, సావిత్రమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యనందించాలి

- డీఈవో బొల్లారం బిక్షపతి

నవతెలంగాణ- చిట్యాల

విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించాలని డీఈవో బొల్లారం బిక్షపతి అన్నారు. మండలంలోని వట్టిమర్తిలోని జెడ్పి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, చిట్యాల మున్సిపాలిటీలోని జెడ్పి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యా సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులకు పలు అంశాలను బోధించారు. విద్యార్థులతో చదివించడం, రాయించడం చేశారు. విద్యార్థుల అభిరుచికనుగుణంగా బోధన చేయాలని, ఉపాధ్యాయులు శ్రద్ధ చూపిస్తేనే మెరికల్లా తయారవుతారన్నారు. విద్యార్థులతో మ్యాప్ పాయింటింగ్ చేయించారు. 10వ తరగతి విద్యార్థులను ఆయా సబ్జెక్టులకు సంబంధించి ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ప్రతిరోజు 10వ తరగతి విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. వచ్చే ఏడాది పదో తరగతి ఫలితాలు వంద శాతం వచ్చేలా ఇప్పటి నుంచే ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్యార్థులకు అర్థమయ్యే



రీతిలో బోధించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు. కొత్తగా విధుల్లో చేరిన వారు బాగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రతిరోజు డైరీ, పాఠ్య ప్రణాళిక, పీరియడ్ ప్రణాళిక రాయాలని సూచించారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్నం భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్, ఆయా పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి, అంబటి సత్తయ్య జానకి, యాదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - నాంపల్లి



మండల కేంద్రంలో మంగళవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మెన్ గట్టుపల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం తీసుకువచ్చే రైతులు కొనుగోలు కేంద్రంలో వెంటనే పేరు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్స్ తిరుమణి సత్యనారాయణ, ఏరెడ్ల వెంకటరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రాగి పన అంజాచారి, తహసిల్దార్ గుగులోతు దేవ సింగ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ స్వర్ణకుమారి, మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, ఇన్‌చార్జ్ సీతఈవో నితీష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు రఘుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, గజ్జల శివారెడ్డి, పూల వెంకటయ్య, సంఘం గణేష్, పానుగంటి వెంకటయ్య, కామిశెట్టి యాదయ్య(చత్రపతి), కోరె శివ, దుర్గయ్య, కొండలు తదితరు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించాలి

- ఇంటర్ కళాశాల జిల్లా విద్యాధికారి భాను నాయక్



నవతెలంగాణ-సూర్యాపేట

ఇంటర్ కళాశాలల విద్యార్థులు చదువులో రాణించాలని ఇంటర్ కళాశాలల జిల్లా విద్యాధికారి భాను నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. కళాశాలలో విద్యార్థులకు ఉపాధ్యాయులు స్టడీ ఓవర్లు పెంచాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించాలని, దీనికి ఉపాధ్యాయులు, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలన్నారు.విద్యార్థులు 75 హాజరు శాతం ఉండాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదవాలని,చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా బుర్ర శ్రీనివాస్



నవతెలంగాణ-తుంగతుర్తి

అనునిత్యం ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతున్న బుర్ర శ్రీనివాస్‌ను సోమవారం జరిగిన సీపీఐ(ఎం) మండల మహాసభలో తిరిగి ఏకగ్రీవంగా మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తుంగతుర్తి మండల కార్యదర్శిగా మూడవసారి ఎంపిక కావడం పట్ల పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, చెరుకు యాకలక్ష్మి, పులుసు సత్యం, కందాల శంకర్ రెడ్డితో పాటు మండల కమిటీ సభ్యులు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్మించి హక్కులు సాధించుకుంటామని అన్నారు. మండలంలోని ప్రజా సమస్యలను గుర్తించి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేసేంతవరకు ఉద్యమాలు పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు.అదేవిధంగా తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అస్తవ్యస్తంగా ఉపాధ్యాయ బదిలీలు

- విద్యార్థుల సంఖ్యకు ఉపాధ్యాయ సంఖ్యకు పొంతనే లేదు
- ఒక మండలం నుండి మరో మండలానికి డిప్యుటేషన్
- పై అధికారుల సూచన మేరకే చేశాం : ఎంఇఓ

ఉపాధ్యాయ బదిలీలు, డిప్యూటేషన్ల విషయంలో మండలంలో అస్తవ్యస్తంగా మారింది. పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్యకు, ఉపాధ్యాయుల సంఖ్యకు పొంతన లేకుండా పోయింది. విద్యార్థులు ఎక్కువగా ఉన్నచోట ఉపాధ్యాయులు తక్కువగా ఉండటం, తక్కువ విద్యార్థులు ఉన్న చోట ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువ ఉన్నారు. మండలంలోని ఓ పాఠశాలలో పనిచేయాల్సిన టీచర్‌ను వేరే మండలానికి డిప్యుటేషన్‌కు పంపి అదే పాఠశాలకు మరో పాఠశాల టీచర్‌ను డిప్యూటేషన్‌పై పంపడం ఉపాధ్యాయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ బదిలీలు, డిప్యూటేషన్‌ల వ్యవహారంలో విద్యాశాఖలోని మండల స్థాయి అధికారి పాత్ర కీలకంగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.

నవతెలంగాణ-చింతలపాలెం

ప్రభుత్వము ఇటీవలే ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తి చేసింది. అయితే ఈ ప్రక్రియ మొదలు పెట్టక ముందు ఖాళీగా ఉన్న చోట సమీపంలోని ఏదేని పాఠశాలలో అదనంగా టీచర్లను సర్దుబాటు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఎక్కడైనా ఉపాధ్యాయ సమస్య ఉంటే అదే మండలంలోని ఏదైనా పాఠశాలలో అవసరానికి మించి ఉన్నవారిని మాత్రమే సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. అయితే మండల విద్యాశాఖ అధికారి ఇష్టారీతిన డిప్యూటేషన్లను చేపట్టారు. మండల పరిధే కాకుండా ఇతర నియోజకవర్గ పరిధిలోని పాఠశాలకు పంపించారు. విద్యార్థులు ఉన్న పాఠశాల నుండి ఇతర ప్రాంతాలకు పంపడం గమనార్హం. తమకు అనుకూలంగా ఉన్న వారికి కోరుకున్న బడికి, కోరుకున్న మండలానికి ఇష్టారీతిన డిప్యూటేషన్‌లు, బదిలీలు చేశారు. టీచర్ల డిప్యూటేషన్ పై కలెక్టర్, డిఇఓ దృష్టి సారించాలని పలువురు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

చింతలపాలెం మండలంలోని నెమలిపురి పాఠశాల పనిచేసే టీచర్‌ని కోదాడ నియోజకవర్గ పరిధిలోని అనంతగిరి మండలంలోని ఖానాపురం కి డిప్యూటెసన్ పై పంపించారు. రెండు స్కూళ్ల మధ్య దూరం సుమారు 60 కిలోమీటర్లు. మండలంలో పోస్టు ఖాళీగా ఉన్నా, అక్కడ ఇవ్వకుండా, వేరే చోట ఇవ్వడం మరో విశేషం. ఈ బదిలీలు, డిప్యుటేషన్ల విషయంలో విద్యాశాఖ అధికారుల పరమార్థమేమిటో తెలియాలి. జిల్లా, మండల విద్యాశాఖలో పనిచేసే ఒకరిద్దరు ఉద్యోగులు డిప్యూటేషన్ల వ్యవహారంలో కీలక పాత్ర పోషిస్తున్నట్టు తెలుస్తోంది.

చింతపాలెం మండల పాఠశాలల పరిస్థితిని పరిశీలిస్తే..

- వజినేపల్లి ఎంపియుపిఎస్‌లో 24 మంది పిల్లలు ఉండగా ఐదుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిలో హాజరయ్యేది 15మంది పిల్లలే. ఇక్కడ నుండి ఇద్దరు టీచర్లను పక్క స్కూల్‌కి పంపవచ్చు.
- గుడిమల్కాపురం ఎంపియుపిఎస్ లో 55 మంది పిల్లలు ఉన్నారు. ఐదుగురే ఉపాధ్యాయులు ఉన్నారు. ఇక్కడ ఇద్దరు ఉపాధ్యాయులు అవసరం ఉంది.
- చింతలపాలెం ఎంపిపిఎస్‌లో 40 మంది పిల్లలు ఉండగా నలుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. . ఇక్కడ అదనంగా ఇద్దరు ఉన్నారు.
- వెంకటాపురంతండ ఎంపియుపిఎస్ లో 35మంది విద్యార్థులు ఉండగా ఆరుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఇక్కడ ముగ్గురు అదనంగా ఉన్నారు.
- చింత్రియాల ఎంపియుపిఎస్ లో 120 మంది పిల్లలు ఉండగా ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఒక్కడ మరో టీచర్ అవసరం ఉంది.
- నెమలిపురి పీఎస్‌లో ఒక ఉపాధ్యాయురాలిని అనంతగిరి మండలం ఖానాపురం డిప్యూటేషన్‌పై పంపారు. మరో ఉపాధ్యా యుడు సక్రమంగా విధులకు హాజరుకాకపోవడం వలన ఈ పాఠశాలకు వేరే పాఠశాల నుండి ఇద్దరిని డిప్యూటేషన్‌పై పంపారు.



అక్రమ డిప్యూటెషన్ వ్యవహారంపై కలెక్టర్ స్పందించి ఇతర శాఖల అధికారులతో సమగ్ర విచారణ జరిపిస్తే విద్యాశాఖలో మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయ పడుతున్నారు.

పై అధికారుల సూచనల మేరకే డిప్యూటేషన్
ఎమ్ఈఓ శ్రీనివాస్



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత ఉన్నదని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాము. కొన్ని పాఠశాలలకు డిప్యూటేషన్ పై పక్క స్కూళ్లకి టీచర్లను సర్దుబాటు చేశాము. మండల పరిధిలోని నెమలిపురి గ్రామంలోని ఒక టీచర్‌ని పై అధికారుల ఆదేశాలతో డిప్యూటేషన్‌పై అనంతగిరి మండలం ఖానపురం పాఠశాలకు పంపాము. అంతేకాని డిప్యూటేషన్లలో ఎలాంటి అవకతవకలు జరగలేదు.

టీచర్ల కొరత ఉంది: పీఆర్టీయూ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత ఉన్నది. ఈ విషయమై మండల విద్యాధికారికి తెలియ పరచాము. డిప్యూటేషన్ లో కొందరిని మండలంలోని పాఠశాలలకు పంపించారు. ఇంకా ఖాళీగా ఉన్న టీచర్ల భర్తీని తొందరగా పూర్తి చేయాలని ఉన్నతాధికారులను కోరుతున్నాం. ఈ విషయంలో పై అధికారులు స్పందించి టీచర్లను ఏర్పాటు చేయాలి. డిప్యూటేషన్లలో అవకతవకలు జరిగినట్లు తమ దృష్టికి రాలేదు.

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

ఐకేపీ కేంద్రాలు ప్రారంభమై 20 రోజులు అవుతున్నా నేటికీ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారక భవన్ లో నిర్వహించిన జరిగిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఐకెపి కేంద్రాలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభమై 20 రోజులు అవుతున్న ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కాంటావేసి వెంటనే లిఫ్ట్ చేయడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. కోసిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలకు తీసుకువచ్చి రోజులు గడుస్తున్న ప్రభుత్వం మిల్లులు కేటాయింపు చేయక పోవడం తో ధాన్యం కొనుగోలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం తక్షణమే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి అన్నారు. ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరారు. ఐకెపి కేంద్రాలలో బస్తాల కొరత లేకుండా చూడాలన్నారు. అకాల వర్షాల నుండి రైతులు పండించిన పంట ఐకెపి కేంద్రాలలో కొట్టుకుపోకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఎలాంటి షరతులు లేకుండా ఐకెపి కేంద్రాలకు వచ్చిన అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టి పెళ్లి సైదులు, కోట గోపి,డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, పార్టీ మండల కమిటీ సభ్యులు వై వీరాంజనేయులు, లతీఫ్ బాబు, షేక్ సైదా, హుస్సేన్, షేక్ మస్తాన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్‌ను వెనక నుండి ఢీకొట్టిన కారు

- బాలునికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-కోదాడరూరల్

టిప్పర్‌ను వెనక నుండి కారు ఢీ కొట్టిన ప్రమాదంలో కారులో ఉన్న బాలుడికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ శివారులో మచిలీపట్నం నుండి హైదరాబాదు వెళుతున్న కారు మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ శివారులో జాతీయ రహదారి 65పై అదే వైపుగా వెళుతున్న టిప్పర్‌ను వెనుకనుంచి అతివేగంగా ఢీకొట్టడంతో కారులో ఉన్న బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. కారు ముందు బాగా మొత్తం పగిలిపోయి బెలూన్స్ కూడా ఓపెన్ కావడం వలన కారులో ప్రయాణిస్తున్న బాలుడు తల్లిదండ్రికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. బాలుడి తలకి తీవ్ర గాయాలు అయ్యాయి. 108 వాహనం రావడం ఆలస్యం కావడంతో అదేదారిలో వస్తున్న వాహనదారులు స్పందించి త్వరిత గతిన ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడలోని ప్రయివేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. దీనిపై రూరల్ పోలీస్ స్టేషన్లో ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



- సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

భవననిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో, జిల్లాలో సంవత్సరాలకు తరబడి ఉంటున్న వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లైములను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా లేబర్ కమిషనర్ జగదీష్‌కు కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే పెండింగ్ క్లైమల సమస్యలను పరిష్కరించాలని వెల్ఫేర్ బోర్డు నిధులు దారి మళ్లించి ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే నిర్ణయాన్ని విరమించుకొని ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డ్ ద్వారా సంక్షేమ పథకాలను కార్మికులకు అందించాలన్నారు. కార్మికుల అడ్డా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు అనంతుల మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కరిమల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెపాక నగేష్, ఒగ్గు సైదులు, మేడే ప్రభాకర్, మైసూర్ ఆలీ, సోమయ్య అబ్బాస్, లింగయ్య, మల్లయ్య, ఉపేందర్, గోపికృష్ణ పాల్గొన్నారు.

నియోజకవర్గస్థాయి కోకో పోటీలు ప్రారంభం



నవతెలంగాణ కోదాడరూరల్

పట్టణ పరిధి కోమరబండ గ్రామ శివారు తేజ విద్యాలయంలో అండర్ 17,14 నియోజక వర్గస్థాయి బాల బాలికల కోకో పోటీలను ఎంఈఓ సలీం షరీఫ్ జిల్లా ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ హాజీం బాబాలు మంగళవారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతు విద్యార్థులు క్రీడలలో రాణించి కోదాడకు పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉస్తెల రమా సోమిరెడ్డి, క్రీడా కన్వీనర్ కొండల్, పి ప్రకాష్ ,ఎం సీతారాం రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-చిలుకూరు

నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని ఆర్లగూడెం కొండాపురం గ్రామాలలో నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించినట్టు దేవాలయ స్వామి వేట వీరయ్య తెలిపారు. ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా 500 మందికి అన్నదానం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సాగర్ల రామ నరసయ్య అల్లి లింగమ్మ వీరబాబు మాజీ ఎంపీటీసీ గువ్వల జయమ్మ నాగేశ్వరావు గంటం నారాయణ సాగర్ల శివరాం మామిడి నరేష్ ఆరే చంద్రావు మామిడి నరసింహారావు రామదాసు పాల్గొన్నారు

మండల పశువైద్యాధికారిగా నరేష్

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండల పశువైద్యాధికారిగా జంపాల నరేష్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన వైద్యాధికారి రవి నాయక్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో పశు వైద్య శాఖలో ప్రభుత్వ నియామకాల్లో నూతనంగా ఉద్యోగం సాధించిన నరేష్ నేరేడుచర్ల మండల పశువైద్యాధికారిగా నియమితులైనారు.

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షునిగా రాములు

నవతెలంగాణ-మద్దిరాల

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మద్దిరాల మండల అధ్యక్షుడిగా జి రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్లు ఆ సంఘం ఎన్నికల పరిశీలకులు రేపాక లింగయ్య తెలిపారు. ఉపాధ్యక్షులుగా బి శిల్ప, ఎండి ఆలిం ఎస్ నగేష్, ప్రధాన కార్యదర్శిగా బి వెంకటేశ్వర్లుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు



నవతెలంగాణ-నేరేడుచర్ల

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు 2024 పోస్టర్ ను మండల విద్యాధికారి పి సత్యనారాయణ రెడ్డి తో కలిసి మంగళవారం జిల్లా జన విజ్ఞాన వేదిక నాయకులు శ్రీరాముల ఆంజనేయులు, సుంకర క్రాంతికుమార్ లు ఆవిష్కరించారు . 8, 9, 10 తరగతి విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చెకుముకి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ , శ్రీనివాసరెడ్డి నాగేందర్ లు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, జామెట్రీ బాక్సుల పంపిణీ



నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని తొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హంస ఫౌండేషన్ చైర్మెన్ చెరుకు లక్ష్మి-సుధాకర్ మనవరాలైన సినైనా పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు, జామెట్రీ బాక్సులను పంపిణి చేశారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు బ్యాగులను అందించటం హంస ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తొండ గ్రామ అభ్యుదయ కమిటీ సభ్యులు ఓడపల్లి వెంకన్న,నీరటి ప్రవీణ్,మార్పు సొసైటీ అధ్యక్షులు పోరెళ్ల విప్లవ కుమార్,తెలంగాణా యువజన సంఘం నాయకులు కారుపోతుల రాజుకుమార్ (సర్దార్ రాజన్న) ఉపాధ్యాయులు గుగులోత్ వీరన్న,ధరావత్ వెంకటి,బెదరకోట రాజు,బోల్ల రఘుపతి,పగిల్లా సైదులు,పి.ఈ.టీ పోరెల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని పరిశీలించిన తహసీల్దార్



నవతెలంగాణ-మోతె

మండల పరిధిలోని రాంపురం తండా గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యపు రాశులను తాసిల్దార్ సంఘమిత్ర మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తేమతో కూడిన ధాన్యం కాకుండా బాగా ఎండిన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకురావాలన్నారు ఆమె వెంట ఏపిఎం వెంకటయ్య ఆర్ ఐ మనసు రెల్లి పాల్గొన్నారు

ఉపాధ్యాయ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-మోతె

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పలు పాఠశాలల్లో సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు సకాలంలో పిఆర్సి నివేదిక తెచ్చి సరేనా పిట్మెంటు ఇస్తూ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి పి నరసయ్య గోవర్ధన్ రెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

6 గ్యారెంటీలను అమలు చేయాలి

- రెండు లక్షల రుణమాఫీని పూర్తిచేయాలి
- రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు



నవతెలంగాణ-కోదాడరూరల్

కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల హామీని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని వర్తక సంఘం భవన్‌లో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, కుక్క డపు నళిని అధ్యక్షన నిర్వహించిన సీపీఐ(ఎం) పట్టణ 12వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నాయని వారు విమర్శించారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 60 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని,గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకురాలు కుక్కడపు నళిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలో మూడు సంవత్సరాల కాలంలోసిపిఎం పార్టీ నిర్వహించిన ప్రజా పోరాటాలనివేదికనుసిపిఎం పార్టీ కోదాడ పట్టణ కార్యదర్శి మిట్టగనుపుల ముత్యాలు ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ, సాయిబాబా, ఉప్పల కాంతారెడ్డి లకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుమేదరమెట్ల వెంకటేశ్వరరావు,మట్టి పెళ్లి సైదులు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, జిల్లా పల్లి నరసింహారావు, సిపిఎం పట్టణ కార్యదర్శిమిట్ట గడుపుల ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ పాల్గొన్నారు.

చెత్త బండ్ల డ్రైవర్లను పనిలోకి తీసుకోవాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

గత ఆరు సంవత్సరాలుగా హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో చెత్త బండిఆటో డ్రైవర్లుగా పని చేస్తున్న కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈ విషయమే కమిషనర్ షేక్ యాకుబ్ ఫాషతో సీఐటీయూ ఆధ్వర్యంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఏదో జీవో కాఫీ తెచ్చి 12 మంది చెత్త బండి ఆటో కార్మికులను వారం రోజులు గా విధులు నిర్వహించకుండా అడ్డుకోవడం దారుణం అన్నారు. గత 6 నెలల నుండీ జీతాలు ఇవ్వకుండా కొత్తవారిని నియమించేందుకు కుట్ర చేయడం సరికాదన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను మాట్లాడుతూ ఆటో కార్మికులను తీసి వేసి కొత్త వారిని పెట్టుకోవాలని ఆలోచన చేయడం లోనే అనేక అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న వారినీ తిరిగీ కొనసాగించాలని లేకుంటే మున్సిపల్ కార్యాలయం ఎదుట దీక్షలు చేయడానికైనా వెనుకాడమని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో పాశం పుల్లయ్య మామిడి శేఖర్, పిట్ట సాయి, పి సోమయ్య, కనకరావు, శోభన్ బాబు, కిరణ్ శారీ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడో..?

- కేంద్రాలు తెరిచారు.. కొనుగోలు మరిచారు
- ఇంకా జరగని మిల్లుల ఎంపిక



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల వ్యాప్తంగా ధాన్యం సేకరణ కేంద్రాలను ప్రారంభించినా.. కాంటాలు వేయలేదు. మండలంలో ఉన్న 15 కేంద్రాల్లో రైతులు ధాన్యంతో రోజులతరబడి కళ్లాల్లోనే నిరీక్షిస్తున్నారు. గత యాసంగి సీజన్‌తో పోలిస్తే ప్రస్తుతం ధాన్యం సేకరణపై సందిగ్ధత నెలకొంది. కొనుగోళ్లపై సమీక్షించాల్సిన పాలకులు పట్టనట్టుగా వ్యవహరిస్తుండడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలో వరి కోతలు తుది దశకు చేరుకున్నాయి. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. తూకం వేయడంపై స్పష్టత కొరవడింది. రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. దీంతో మండల స్థాయి అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతోనే సరిపెడుతున్నాయి. ఉన్నతాధికారులు ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు. టార్పలిన్లు, ధాన్యం జల్లెడ పట్టుకునేందుకు అవసరమైన యంత్రాలు కనిపించిన దాఖలాలు లేవు. కేంద్రాలకు తెచ్చిన ధాన్యం తడిసి ముద్దవుతుంది. ఆరబెట్టేందుకు రైతులకు టార్పలిన్లు, కూలీల బాధ తప్పడం లేదు. కాంటాలు ప్రారంభించకపోవడాన్ని గుర్తించిన దళారులు మద్దతు ధర కంటే తక్కువగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. కొందరు రైతులు నేరుగా ధాన్యాన్ని తక్కువ ధరకే మిల్లులకు తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలును ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి 10 రోజులు అవుతోంది: ఇరుగు సోమయ్య (రైతు ముక్కుదుదేవులపల్లి)

ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి పది రోజులు దాటింది. ఇంతవరకు కాంటాలు ప్రారంభించలేదు. నాకంటే ముందుగా ధాన్యాన్ని తెచ్చిన రైతులు చాలా మంది ఉన్నారు. అందరం చాలా ఇబ్బంది పడుతున్నాం. ప్రతిరోజు ధాన్యాన్ని ఆరబెట్టి మళ్లీ రాసిగా పోయాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంటాలను ప్రారంభించాలని కోరుతున్నాం.



ధాన్యం కొనుగోల్ల ను వెంటనే ప్రారంభించాలి: సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిరె అప్పయ్య



కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యి చాలా రోజులు అవుతుంది. కాంటాలు కాకపోవడం వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. వెంటనే కోనుగోలును ప్రారంభించాలి.

ఎంబీబీఎస్ సీట్ వచ్చినా కూలి పనులకు

- తల్లిదండ్రులు చిన్నతనంలోనే చనిపోయినా కష్టపడి చదివిన గౌతమి
- పేదరికంతో ఫీజు కట్టలేని పరిస్థితి
- దాతలు ఆదుకోవాలని తాత, నానమ్మల వేడుకోలు



నవతెలంగాణ-తుంగతుర్తి

వైద్యురాలు కావాలన్నది అనాథ బిడ్డ తపన, అందుకోసం కూలి పనులు చేస్తూనే కష్టపడి చదివింది నీట్ లో 507 మార్కులు సాధించి మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. కనీసం పుస్తకాలు, దుస్తులు ఫీజులకు డబ్బులు లేక ఎప్పటిలాగే తాత, నానమ్మలతో కూలి పనులకు వెళ తోంది. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి చిన్నతనంలోనే మూడేళ్ల వయస్సు ఉన్నప్పుడే తల్లిదండ్రులు మృతి చెందారు. నాటినుండి ఆమె బాగోగులను తాత శిగ రాములు, నాయనమ్మ వెంకటమ్మలు చూసుకునేవారు. వైద్యురాలు కావాలనే కోరికతో మొదటి ప్రయత్నంలోనే నీట్ పరీక్షకు హాజరై దంత వైద్య కళాశాలలో సీట్ సాధించింది. కానీ దంత వైద్యురాలు కావడం ఇష్టం లేక మళ్లీ నీట్ రాయాలనుకున్న అనాథ బిడ్డకు ఆర్థిక సమస్యలు గుదిబండగా మారాయి. అయినప్పటికీ నానమ్మ పుస్తెలతాడు తాకట్టుపెట్టి హైదరాబాదులో కోచింగ్‌కు పంపింది. ఈ సారి మెరుగైన ర్యాంకు సాధించి ఇటీవల జరిగిన ఎంబిబిఎస్ కౌన్సిలింగ్‌లో మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించింది. ఆమె లక్ష్యం నిరుపేదలకు వైద్యం అందించడమే ధ్యేయంగా ఉన్నప్పటికీ తల్లిదండ్రులు దూరమైన పదో తరగతిలో 10 /10, ఇంటర్మీడియట్ బైపిసిలో 922/1000 మంచి మార్కులు సాధించిన గౌతమి డాక్టర్ కావాలనే లక్ష్యంతో ఏడాదిగా తాతా-నానమ్మలతో పాటు కూలి పనులకు వెళుతూనే నీట్ పరీక్షకు సిద్ధమైంది. నీట్‌లో 507 మార్కులు (1,92,000 ర్యాంకు) సాధించడంతో గౌతమి తాతా నానమ్మలు సంతోషపడ్డారు. మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు లభించినప్పటికీ చదువుకోవడానికి ఏటా రూ.1,50,000 ఖర్చు అవుతుందని అంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో చేసేది లేక కూలి పనులకు వెళ్లాల్సి వస్తుంది. ఆస్తులు అమ్మి ఫీజు కడదాం అనుకున్నా అలాంటివి ఏమీ లేకపోవడంతో దాతలు ముందుకు వచ్చి తమకు తోచినంత ఆర్థిక సహాయం చేస్తే తమ మనుమరాలు ఆశ నెరవేరుతుందని తాతా నానమ్మలు వేడుకుంటున్నారు.

సీఎంను కలిసిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-యాదగిరిగుట

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ లో గల ముఖ్యమంత్రి స్వగృహంలో సీఎం రేవంత్‌రెడ్డిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 8వతేదీన యాదగిరిగుట్ట పర్యటన నేపథ్యంలో పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గనికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, పలు సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వైస్‌చైర్మెన్

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని ప్యారారం గ్రామంలో మంగళవారం గ్రామీణ మహిళా మండలి ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ రాజేష్ పైలెట్, సింగిల్‌విండో చైర్మెన్ గుదే బాలనర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకుని గిట్టుబాటు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్, ఎఫ్‌పీవో విజయలక్ష్మి, గోలిపల్లి కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పోలగౌని వెంకటేష్‌గౌడ్, రఘు యాదవ్, చిమ్ముల శశిధర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మైలారం రామకృష్ణ, ఎండి కలీం పాల్గొన్నారు.



పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం

- దోపిడీ రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దేశంలో కొనసాగుతున్న పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి దోపిడీ రైత సమాజాన్ని ఏర్పాటు చేసుకుందామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం భూదాన్‌పోచంపల్లి మండలపరిధిలోని దోతిగూడెం గ్రామంలో ఆ పార్టీ మండల 8వ మహాసభ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, గూడూరుబుచ్చిరెడ్డి, అందెల జి.జ్యోతి అధ్యక్షతన జరుగగా మహాసభకు ముఖ్యఅతిథిగా జహంగీర్ హాజరై మాట్లాడారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ గ్రామాన సిపిఎం నాయకత్వంలో ప్రజలను సమీకరించి పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించాలని దేశంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదాన్ని మతతత్వాన్ని ప్రజలలో పెంచి పోషిస్తూ దేశ సమాఖ్యత సమగ్రతను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసి ప్రజల యొక్క హక్కులను కాలరాయాలని చూస్తున్నారని, ప్రజలందర్నీ అశాస్త్రీయమైన సనాతన పద్ధతుల వైపు నడిపిస్తున్నారని, ఈవిధానాలకు వ్యతిరేకంగా ప్రజలలో శాస్త్రీయ మైన ఆలోచనలు పెంచాలని తెలియజేశారు. జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాల రాయాలని చూస్తున్నదని, ఈ విధానాన్ని సీపీఐ(ఎం) వ్యతిరేకిస్తుందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం వైపు బీజేపీ అడుగులు వేస్తుందని మోడీ పాలనలో మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరుగుతున్నాయని, మహిళలకు భద్రత కరువైందన్నారు. మరోవైపు నిరుద్యోగం పెరిగి పోయిందని ప్రజలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, పదేండ్ల బీజేపీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని, డీజిల్, పెట్రోలు, నిత్యావసరాల ధరలు పెరిగా యన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా మహిళల రక్షణ కోసం, నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, పెరిగిన ధరలను అరికట్టాలని ప్రజలందరూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి తులం బంగారం, రైతు రుణమాఫీ అందరికీ చేయాలని, రైతు భరోసా వెంటనే రెండు పంటలకు అందించాలని, ఇండ్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. మండలంలో పరిశ్రమల కాలుష్యం, క్రషర్ మిల్లుల కాలుష్యం, మూసీ కాలుష్యంతో ఈ ప్రాంత ప్రజలందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రానున్న కాలంలో ఈ కాలుష్యానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటాల కొనసాగిస్తామని తెలియజేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ జిల్లా మూడో మహాసభల సన్నాక సమావేశం ఈనెల తొమ్మిదవ తేదీన చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు నేటికీ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రానున్న కాలంలో మహిళా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి పాల్గొని మాట్లాడారు. మహాసభల ప్రారంభానికి ముందు పార్టీ జెండాను సీనియర్ నాయకులు గుర్రం రామచంద్రారెడ్డి ఎగరవేయగా, ఈ మధ్యకాలంలో అమరులైన సీతారాం ఏచూరి తో పాటు మిగతా అమరవీరులకు మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. మండల అభివృద్ధిపై వివిధ సమస్యలపై మండల కార్యదర్శి వరద సభ్యులు కోట రామచంద్రారెడ్డి తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, మండల నాయకులు ముద్దం సత్తయ్య, నెలికంటి జంగయ్య, పత్తి బిక్షపతి, సిలువేరు లాలయ్య, కోట రమేష్, కలుకూరి భిక్షపతి, బొడ్డు కిషన్, గంగాదేవి సాయినాథ్, నోముల కృష్ణారెడ్డి, పగిళ్ల రేణుక, ప్రసాదం రామేశ్వరి, గుర్రం కలమ్మ, అమృత, పుష్పలత, వారాల మల్లారెడ్డి, వాకిటి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండ

పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వార్డుసభ్యులు మాదగోని యాదగిరిగౌడ్ మాతృమూర్తి మాధగోని అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది మృతురాలి కుటుంబ సభ్యులను మంగళవారం మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు ఐటిపాముల రవీంద్ర పరామర్శించడంతో పాటు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని పాండుగౌడ్, ఆదిమూలం సోమేష్, బత్తిని నాగేష్‌గౌడ్, బత్తిని వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లేపల్లి పీహెచ్‌సీలో ఆశా డే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి పీహెచ్‌సీలో మంగళవారం ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కుటుంబసంక్షేమ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వీణ హాజరై మాట్లాడారు. అప్పుడే పుట్టిన బిడ్డ తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. బిడ్డను వెచ్చగా ఉంచాలని, కంగారు పద్ధతి, వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని కోరారు. మెడికల్ ఆఫీసర్ డా.యమిని శృతి, జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ సత్యవతి, సత్యనారాయణ, పర్యవేక్షక సిబ్బంది, మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డిని విమర్శించే అర్హత చిరుమర్తికి లేదు

నవతెలంగాణ-రామన్నపేట

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు లేదని యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ ప్రజలు చిత్తుగా ఓడించి ఇంటికి పంపిస్తే అడ్డూఅదుపూ లేకుండా మాట్లాడుతున్నారన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో రెండుసార్లు గెలిపిస్తే ఏమాత్రం అభివృద్ధి చేయకుండా, బీఆర్‌ఎస్ పార్టీకి అమ్ముడుపోయి సొమ్ము చేసుకొని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి ప్రథంలో నడుస్తుందని ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే నకిరేకల్ నియోజకవర్గంతో పాటు భువనగిరి పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడికక్కడ అడ్డుకుంటారని హెచ్చరించారు.



క్రషర్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

క్రషర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ మండలకార్యదర్శి వెంకటేష్ అన్నారు. మంగళవారం ఈ విషయమై మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మర్యాల రెవెన్యూ పరిధిలో ఉన్న క్రషర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవా లన్నారు. పరిమితికి మించి భారీ బ్లాస్టింగ్ పేలుడు జరుపుతున్నారని, బాంబుల పేలుడుతో అటు వాహనదారులు, ఇటు గ్రామస్తులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని జీవిస్తున్నారన్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా పగుళ్లతో బిల్డింగులు కనిపిస్తున్నాయని వెంటనే పరిష్కారం చేయాలని కోరారు.



సీపీఐ వందేండ్ల ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలి

నవతెలంగాణ-అడ్డగూడూరు

వందేండ్ల సీపీఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన సీపీఐ మండలకౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో కాన్పూర్ నగరంలో సీపీఐ ఆవిర్భవించిందన్నారు. డిసెంబర్ 30 న ఉమ్మడి నల్లగొండ జిల్లాకేంద్రంలో జరిగే ఆవిర్భావ దినోత్సవ సభకు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చేడే చంద్రయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్, మండల కార్యదర్శి చెడే భిక్షం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రాములు, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెడిపల్లి రవీందర్, వివిధ గ్రామ శాఖ కార్యదర్శులు నాగిరెడ్డి, బెల్లి శ్రీకాంత్, బనగా సుదర్శన్‌రెడ్డి, గూడెల్లి యాదయ్య, యాట రామచంద్రం, రేకల శ్రీనివాస్, కందుకూరి వెంకన్న, గొలుసుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగులకు భృతి ఇవ్వాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో డీవైఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేసి మాట్లా డారు. రాష్ట్రంలో యువతను కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మోసగిస్తుందని విమర్శించారు. ఈనెల 10,11వ తేదీలలో జరగనున్న వలిగొండ పట్టణంలో డీవైఎఫ్ఐ ద్వితీయ జిల్లా మహాసభలకు 600 యువత హాజరవుతున్నట్టు తెలిపారు.



బీటీరోడ్డు నిర్మించాలని రాస్తారోకో

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని మార్కండేయ దేవాలయం నుండి వలిగొండ-నాగారం వెళ్లే రోడ్డు వరకు కంకర పోసి అసంపూర్తిగా ఉన్న రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని, డ్రయినేజీపై స్లాబ్ వేయించాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం టీడీపీ, బీజేపీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య మాట్లా డుతూ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజల సౌకర్యార్థం ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. రోడ్డును నిర్మించని పక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్యగౌడ్, మండల ప్రధానకార్యదర్శి వర్కాల వెంకటేశ్‌గౌడ్, మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలుయాదవ్, మున్సిపల్ ప్రధానకార్యదర్శి సిలివేరు రాజు, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఉడుగు వెంకటేశ్‌గౌడ్, ముత్యాల భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి పర్యటనపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈ నెల 8వ తేదీన సీఎం పర్యటన సందర్భంగా అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ హనుమంతురావు ఆదేశించారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్‌లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీస్, రెవెన్యూ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, అర్‌అండ్‌బీ, ట్రాన్స్‌పోర్ట్, ఎలక్ట్రిసిటీ, ఫైర్, పంచాయతీ, ఎక్సైజ్, మత్స్య శాఖ, వైద్య శాఖ, మిషన్ భగీరథ, ట్రాన్స్‌కో, డీపీఆర్‌ఓ, సివిల్ సప్లై, వ్యవసాయ శాఖ, ట్రాఫిక్ తదితర శాఖల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. భద్రత ఏర్పాట్లు, శాంతిభద్రతలు పూర్తి స్థాయిలో పోలీస్ బందోబస్తును పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులను, అగ్నిమాపక పరికరాలను, సేవలను అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక శాఖను, అవసరమైన వైద్య ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య శాఖను, రోడ్ల మరమ్మతుల పనులను ఆర్‌అండ్‌బీ అధికారులు, శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా పంచాయితీ శాఖ, ఈ ఏర్పాట్లన్ని ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపుకలెక్టర్ వీరారెడ్డి, సీఈఓ శోభారాణి, భువనగిరి ఏసీపీ రవికిరణ్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్‌రెడ్డి, యాదాద్రి దేవస్థానం ఏసీబీ సైదులు, డీఆర్‌డీఏ నాగిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



అమ్మకు ఆత్మీయతతో...

- 108 లో నియోనేటల్ అంబులెన్స్ సేవలు
- 663 మందికి సేవలు అందించిన 108



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

శిశు మరణాల రేటును తగ్గించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న 108 లో నియోనేటల్ సేవలు ఆగస్టు 2023 నుంచి అందుబాటులోకి వచ్చాయి. ఆ సేవలపై నవతెలంగాణ ప్రత్యేక కథనం. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రభుత్వం అప్పుడే పుట్టిన శిశువులను తరలించడానికి నవజాత శిశువుల 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా యాదాద్రి జిల్లాకు జిల్లా ఆస్పత్రికి నవజాత శిశు వు అంబులెన్స్ కేటాయించారు. ఈ అంబులెన్స్ అప్పుడే పుట్టిన పిల్లలకు ఊపిరి తీసుకోవడం ఇబ్బందిగా ఉండడం, ఉమ్మనీరు మింగడం, బరువు తక్కువగా పుట్టడం, అవయవాలు సరిగ్గా డెవలప్ కాకుండా పుట్టడం, నెలలు నిండకముందే పుట్టడం, మూర్ఛ రావడం, గుండెకు సంబంధించిన వ్యాధులు ఉండడం ఇలాంటి శిశువులను జిల్లా ఆస్పత్రి నుండి పెద్దాస్పత్రికి వెళ్లాల్సి వచ్చినప్పుడు నవజాత శిశువుల అంబులెన్స్ సేవలు అమోఘంగా అందిస్తున్నాయి. జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నుంచి కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ల నుంచి జిల్లా మొత్తం వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఫోన్ వచ్చిన తక్షణమే వాళ్ళ దగ్గరికి చేరుకొని సేవలను ప్రవేశపెట్టడం వలన శిశు మరణాల రేటును తగ్గించడమే కాకుండా సరైన సమయంలో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి నీలఫర్ ఆస్పత్రి తరలించడంలో కీలకపాత్ర వహిస్తుంది అంబులెన్స్ అధునాతన పరికరాలతో కూడి ఉండడం వలన మార్గమధ్యలో ఆక్సిజన్ కృత్రిమ శ్వాస అందించడం వెంటిలేటర్ అత్యాధునిక పరికరాలతో ఉండడం వలన శిష్యులను తరలించడానికి చాలా మెరుగుగా ఉంది. గతేడాది నుండి వాహనం ఏర్పాటు చేసిన నుండి అంబులెన్స్ సిబ్బంది శిశువులకు ప్రథమ చికిత్స అందిస్తూ కాపాడిన సంఘటనలు చాలా నమోదయ్యాయి. దీనివలన సమయం వృథాకాకుండా రేపటి భవితకు ఆయుష్షును పోస్తుంది దీని పట్ల ప్రజలు వైద్య బృందం హర్షిస్తుంది ఇలాంటి సేవలను మనం వినియోగించుకోవడం గొప్ప అనుభూతిగా చెప్పవచ్చును 108 సిబ్బంది కూడా నవజాత శిశు అంబులెన్స్ ఉండడం వలన శిశువుల యొక్క మరణాల రేటు తగ్గించడం జరుగుతుంది. ఈ యొక్క సేవలను ప్రజలందరూ పూర్తిగా వినియోగించుకోగలరు. ఆగస్టు 2023 నుంచి 663 మంది శిశువులకు అత్యవసర సేవలు...2023 సంవత్సరం ఆగస్టు -8 కేసులు, సెప్టెంబర్-11 కేసులు, అక్టోబర్ -17 కేసులు, నవంబర్ -32 కేసులు, డిసెంబర్ 30 కేసులు 2024 సంవత్సరం జనవరిలో -33 కేసులు, ఫిబ్రవరి -51 కేసులు, మార్చి నెల -46 కేసులు, ఏప్రిల్ -63 కేసులు, మే -61 కేసులు, జూన్ -70 కేసులు, జూలై-52 కేసులు, ఆగస్టు -50 కేసులు, సెప్టెంబర్ -82 కేసులు, అక్టోబర్ -68 కేసులు మొత్తం ఇప్పటివరకు 663 మంది శిశువులకు అత్యవసర సమయంలో సేవలను అందించామని సంబంధిత అధికారులు తెలిపారు.

యాదాద్రి భువనగిరి జిల్లా 108 అధికారి ధూపాటి మహేష్‌కుమార్



రానున్న రోజులలో ఇంకా మెరుగైన వైద్యం నవజాత శిశువులకు అందించడానికి కొత్త పరికరాలను సమకూర్చి నాణ్యమైన వైద్యం అందిం చడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. శిశు మరణాల రేటును తగ్గించాలనే ఉద్దేశంతో ఈ యొక్క వాహన సేవలను విజయవంతంగా నడిపిస్తున్నాం.

యాదాద్రి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ నసీరొద్దీన్



నవజాత శిశువులకు సరైన సమయంలో చికిత్స అందించడం. వారి యొక్క ఆయూష్‌ను పెంచడం కోసమే, శిశువరణాల రేటును తగ్గించడం మా ముందున్న లక్ష్యం.

రత్నారెడ్డి ఆశయాలను సాధిస్తాం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

దోనూరు రత్నారెడ్డి ఆశయాలను పార్టీ కొనసాగిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి అన్నారు. మంగళవారం మండలంలోని. కొత్తగూడెం గ్రామంలో రాచకొండ కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన దోనూరు రత్నారెడ్డి 22 వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. దోనూరు రత్నారెడ్డి అవిశ్రాంత పోరాట యోధుడని కొనియాడారు. తన జీవిత కాలమంతా ప్రజా పోరాటాల మార్గంలో పేద, మధ్యతరగతి, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ ప్రజల కోసం పోరాడారన్నారు. భూమిలేని వారికి భూమి, దున్నేవానికి భూమి దక్కలన్నారు. 30ఏండ్లు ఉమ్మడి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ప్రజలకు సేవలదించాడన్నారు. ఉన్నత కుటుంబంలో జన్మించి మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేదప్రజల కోసం నిరంతరం పోరాడారన్నారు. పార్టీ విస్తరణ కోసం అవిశ్రాంత పోరాటం చేశారన్నారు. ఆయన ఆశయాలను పార్టీ ఎప్పటికీ మరువదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దోనూరు బుచ్చిరెడ్డి, ఉడత గాలయ్య, శాఖ కార్యదర్శి చెరుకుపల్లి నర్సింహ, కొమ్ము మల్లేష్, రొమ్ముల గాలయ్య, దోనూరు లక్ష్మారెడ్డి, దోనూరు భాస్కర్‌రెడ్డి, చెరుకుపల్లి బజారు, గనం సత్తయ్య, రాచకొండ నర్సింహ, అంజిరెడ్డి, కోడూరు మల్లేష్ పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలోని కేసీఆర్ కాలనీలో ఇటీవల మృతి చెందిన గట్టు కమలమ్మ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ మంగళవారం పరామర్శించారు. కుమారుడు గట్టు రాజు, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వస్పురి శంకరయ్య, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశంగౌడ్, మాజీ సర్పంచులు తోటకూరి బీరప్ప, మల్లేష్, రాంరెడ్డి, నాయకులు ఆడెపు బాలస్వామి, పత్తి వెంకటేష్, పాసికంటి శ్రీనివాస్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం రాష్ట్రకమిటీ పిలుపుమేరకు టప్రా ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఎస్టీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టప్రా జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి అంజయ్య మాట్లాడుతూ ఐదు డీఏలు, డీఆర్‌లను వెంటనే ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. (పీఆర్‌సీ) వేతన సవరణ రిపోర్టును వెంటనే తెప్పించుకొని 01.07.2023 నుండి మానిటరి బెనిఫిట్స్ చెల్లించనున్నట్టు పీఆర్‌సీని అమలుచేయాలని డిమాండ్‌చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్ కార్డులపై చికిత్స అందజేయాలని, మెడికల్ అలవెన్స్ రూ.600 నుండి మూడువేలకు పెంచాలని కోరారు. అర్హత కలిగిన పెన్షనర్లకు ఆసరా పింఛన్లు, తెల్ల రేషన్‌కార్డులు ఇవ్వాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు బి.యాదయ్య ఎ.గోవర్ధన్, సత్తయ్య, లక్ష్మయ్య ఉన్నారు.



క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

విద్యార్థులు చిన్నప్పటినుండే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డాక్టర్ ప్రీతి స్వరూప అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హరిప్రసాద్ అధ్యక్షతన విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస అవగాహనా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మదన్మోహన్, చౌటుప్పల్ స్థానిక వైద్యాధికారి శ్రీ వాణి, లక్ష్మణ్, సంతోష్‌కుమార్, రాజేశ్వరమ్మ, జ్యోతి, శివశంకర్, సాయి వర్ధన్, వెంకట్‌రెడ్డి, వెంకటేశం పాల్గొన్నారు

నేతలు మారినా.. కష్టాలు తీరలే ..

నవతెలంగాణ-బీబీనగర్

నేతలు మారినా ప్రజల కష్టాలు తీరలే అన్న విధంగా మారిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. మూసీనది జలాలకు లక్షల కోట్ల రూపాయలతో పునర్జీవం పోస్తామంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి మూసీ ప్రాంత ప్రజలు మాత్రం మొదటగా మూసీనదిపై ఉన్న బిడ్జిలకు పునర్జీవం పోయాలంటూ వేడుకుంటున్నారు. బీబీనగర్ మండలకేంద్రం నుండి పోచంపల్లి వెళ్లే మార్గంలో రుద్రవెల్లి గ్రామం వద్ద మూసీనదిపై ఉన్న బిడ్జి పూర్తిగా ఇనుపచువ్వలు తేలి ప్రయాణికులకు ప్రమాదకరంగా ఉంది. అలాగే వలిగొండ మండల కేంద్రంలో ఉన్న మూసీ బిడ్జిపై కనీసం పాద చారులు కూడా నడవలేని దయనీయస్థితిలో ఉంది. రుద్రవెల్లిబిడ్జిపై ఉదయం పూటనే ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలు అరచేతులు పెట్టుకొని ప్రయాణించే పరిస్థితి నెలకొన్నదని స్థానికులు, వాహనదారులు వాపోయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పలుమార్లు మూసీనదిని, బిడ్జిని పరిశీలించారే కానీ ప్రయోజనం లేకుండా పోయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు. నేతలు మారినా మన రాతలు మార్తలేవని అంటూ స్థానిక ప్రజలు తీవ్రనిరాశతో, నిస్పృహతో ఉన్నట్లు సమాచారం. రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు లేకుంటే ఎమ్మెల్యేకు ప్రభుత్వం నుండి వచ్చే జీతం డబ్బులతోనైనా బిడ్జికి కనీసం మరమ్మతులు చేపట్టి ప్రజలకు సరైన రోడ్డు రవాణామార్గాన్ని మెరుగుపర్చాలని ఈ ప్రాంతప్రజలు ఎమ్మెల్యేను కోరుతున్నారు.



ఐకేపీ సెంటర్లలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఐకేపీ సెంటర్లకు, మార్కెట్ తెచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డుకు తెచ్చిన ధాన్యాన్ని మంగళవారం ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్ యార్డ్‌కు తీసుకోవచ్చి పది రోజులు గడిచిన ఇప్పటివరకు కొనుగోలు చేయకపోవడం వల్ల చాలా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు సత్య రాజయ్య, పిక్క గణేష్, మిట్ట శంకరయ్య, కారే రాజు, రామచర్ల సిద్ధులు, సోమయ్య, రైతులు బీర్య, రవి, కిరణ్ పాల్గొన్నారు.





అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

వరంగల్- ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మెతుకు సైదులు కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్లుబెల్లి నర్సిరెడ్డిని మరొకసారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరుతు మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని పలు ఉన్నతపాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బకాయి ఉన్న డీఏలను విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఐలి హరిశంకర్, కంచుగట్ల వెంకన్న, సీనియర్ నాయకులు నారాయణ కృష్ణారెడ్డి, బొమ్మగంటి బాలరాజు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ఆశాలకు, సూపర్‌వైజర్లకు రివ్యూ సమావేశం

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం ఆశాలకు, సూపర్‌వైజర్లకు, ఎంపీహెచ్‌ఏలకు మెటర్నల్ హెల్త్,న్యూట్రిషన్ ప్రోగ్రాం అధికారి డా. యశోద రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణుల నమోదులు పెంచాలని, వారికి ఇచ్చే సేవలకై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,నార్మల్ డెలివరీలను పెంచాలన్నారు.పుట్టిన శిశువు దర్శించి అవసరమైన ప్రత్యేక సేవలు అందించాలన్నారు. హెచ్‌బీ,ఎన్‌సీ, హెచ్‌బీవైసీ సేవలను మెరుగుపర్చాలన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రతిరోజు సివియర్, మోడరేట్ అక్యూట్‌మాల్ న్యూట్రిషన్ వారిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నార్మల్‌కి వచ్చేలా సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ భరతకుమార్, హెచ్‌ఈ వసంత, విజయలక్ష్మి, ఎంపీహెచ్‌ఏలు, ఆశాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | నవంబర్ 06 , 2024 | www.navatelangana.com

ధాన్యం కొనుగోలుకేంద్రాలను సందర్శించిన ప్యాక్స్ చైర్మెన్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ప్యాక్స్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో తాళ్లసింగారం,పంతంగి, అంకిరెడ్డిగూడెం,గుండ్లబావి,ఎస్.లింగోటం, నేలపట్ల, మందోల్లగూడెం ఏఎంసీ చౌటుప్పల్ కేంద్రాలను ఆ సంఘం అధ్యక్షులు చింతల దామోదర్‌రెడ్డి మంగళవారం సందర్శించారు.ఆయాకేంద్రాలలో రైతులకు పలు సూచనలు,సలహాలు చేశారు. రైతులు తమ ధాన్య రాశులలో తాలు,తేమ, మట్టిపెడ్డలు లేకుండా తమ ధాన్యాన్ని శుభ్రపర్చుకోవాలన్నారు. తేమశాతం 17 లోపు ఉండేలా చూసుకోవాలన్నారు.ఏఈఓ ధృవీకరించిన ధాన్యాన్ని తూకం వేసి కేటాయించిన రైస్‌మిల్లులకు పంపాలని కొనుగోలుకేంద్రాల నిర్వాహకులకు సూచించారు.గన్నీబ్యాగుల కొరతలేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

బీటీ రోడ్లుగా మారనున్న గుంతల రోడ్లు

- 10 కోట్ల నిధులతో రహదారుల నిర్మాణంకు శ్రీకారం
- కంకర తేలిన రోడ్లతో నరకయాతన అనుభవించిన ప్రయాణికులు
- నిలిచిపోయిన 18 కోట్ల నిధులను విడుదల చేయించిన ఎమ్మెల్యే
- రోడ్ల నిర్మాణంకు నిధులు మంజూరు కావడంతో వర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు



నవతెలంగాణ -మునుగోడు

మునుగోడు నియోజకవర్గం రాజధానికి కూత పెట్టు దూరంలో ఉన్న అభివృద్ధికి మాత్రం అందనంత దూరంలో ఉంది. మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు కంకర తేలి గుంతల మయంగా మారడంతో ఆ రహదారుల వెంట ప్రయాణం చేసే వాహనా దారులు ప్రయాణం చేయాలంటే వెన్నులో వణుకు పుట్టించేవి .కానీ ఇప్పుడు ఆ తిప్పలు తీరనున్నాయి . మునుగోడు మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే రోడ్లకు పంచాయతీ రాజ్ శాఖ ద్వారా బీటీ రోడ్ల నిర్మాణంకు రూ.15 కోట్ల నిధులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంజూరు చేయించారు. మునుగోడు నియోజకవర్గానికి అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో 2018లో జరిగిన ఎన్నికలలో ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డి గెలుపొందినప్పటికీ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో నియోజవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో వచ్చిన ఉపఎన్నికతో రాష్ట్ర రాజకీయాలలోనే మునుగోడు నియోజకవర్గం కు ఓ ప్రత్యేకమైన గుర్తింపు లభించింది కానీ ఉప ఎన్నికల్లో గెలుపొందేందుకు నియోజవర్గానికి కోట్ల నిధులు మంజూరు చేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చినారే తప్ప అభివృద్ధి చేయకపోవడంతో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమస్యలకు కేర్ ఆఫ్ గా ఉన్న మునుగోడు మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే గొప్ప సంకల్పంతో విద్య, వైద్యం , విద్యుత్ తోపాటు ప్రధానంగా రహదారుల నిర్మాణం పై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహించి గెలుపొందిన ఆరు నెలలకే మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం చేసేందుకు 10 కోట్ల నిధులు మంజూరు చేయించడంతో మండలంలోని ప్రజలు గ్రామ గ్రామాన ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకాలు చేసి హర్షం వ్యక్తం చేశారు.

నిలిచిపోయిన 18 కోట్ల నిధులను విడుదల చేయించిన ఎమ్మెల్యే.

మునుగోడు ఉప ఎన్నిక తర్వాత మునుగోడు మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే 11 రహదారులకు బీటి రోడ్ నిర్మాణం చేసేందుకు 18 కోట్ల 65 లక్షల నిధులు మంజూరు కావడంతో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు కానీ నిర్మాణం పనులు ప్రారంభించకపోవడంతో ఎలక్షన్ కోడ్ రావడంతో మంజూరైన 18 కోట్ల నిధులు నిలిచిపోయాయి . అధికారుల సమీక్ష సమావేశాలలో నిధులు నిలిచిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిలిచిపోయిన నిధులకు మంజూరు చేయించి పనులు ప్రారంభం కావడంతో ఊకోండి , బీరెల్లి గూడం , పులిపలుపుల గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మంజూరైన రోడ్లు ఇవే ...

చల్మెడ గ్రామం నుండి బత్తులగూడెం కు వెళ్లే రోడ్డు నిర్మాణానికి 90 లక్షలు మంజూరయ్యాయి. చీకటిమడి గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ నుండి ఎల్గాల గూడెం మీదిగా కిష్టాపురానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 90 లక్షలు మంజూరయ్యాయి . కొంపెల్లి నుండి కొండాపురానికి వెళ్లే దారి నుండి కల్వకుంట గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణంకు కోటి 60 లక్షలు, మునుగోడు నుండి చండూరుకు వెళ్లే రోడ్డు నుండి సోలిపురం గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 20 లక్షలు , మునుగోడు నుండి చండూరుకు వెళ్లే రోడ్డు నుండి దుబ్బా కాల్వ రోడ్డుకు 50 లక్షలు, మునుగోడు నుండి చండూరుకు వెళ్లే రోడ్డు నుండి జంగాల కాలనీ మీదిగా వెళ్లే లక్ష్మీదేవి గూడెం రోడ్డుకు 50 లక్షలు ,కిష్టాపురం నుండి చిట్యాల మండలంలోని చిన్న కాపర్తి గ్రామానికి వెళ్లే రోడ్డుకు మూడు కోట్ల 60 లక్షలు మంజూరయ్యాయి.



మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కృషితో ఆదర్శవంతంగా అభివృద్ధి చెందనుంది..
పేరు : పాల్వాయి జితేందర్ రెడ్డి మునుగోడు..

మునుగోడు నియోజవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలన్నది ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్యం. నియోజవర్గంలో నేలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహించి సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తో నియోజవర్గ అభివృద్ధికి చేసేందుకు ఆరు నెలల కాలంలోనే వందల కోట్ల నిధులను మంజూరు చేయించారు. రాబోయే రోజుల్లో మునుగోడు నియోజవర్గం రాష్ట్రానికే దిక్సూచిగా అభివృద్ధి చెందడం ఖాయం.



మా ఊరికి వెళ్లాలంటే అన్ని గుంతల రోడ్లే ఉన్నాయి
పేరు : మేకల ప్రమోద్ రెడ్డి ఎల్లల గూడెం ..

మా ఊరి నుండి మునుగోడు మండల కేంద్రానికి వెళ్లాలన్న , హైదరాబాద్ కు వెళ్లాలన్న ఏ రహదారులు చూసిన గుంతలతో కూడిన రోడ్లు, కంకర తేలిన రోడ్లు దర్శనమిస్తాయి . మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉంది.



నిలిచిపోయిన నిధులను మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న ..
పేరు : దోటి నారాయణ మునుగోడు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ..

మా గ్రామానికి వాహనాలు రావాలంటే మట్టి రోడ్డు ఉండడంతో వాన వచ్చినప్పుడు గుంతలలో వర్షం నీళ్లు ఉండి ఇబ్బంది పడే వాళ్ళం. బీటీ రోడ్డు కోసం నిధులు మంజూరై నిలిచిపోవడంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పట్టు పట్టి నిలిచిపోయిన నిధులను విడుదల చేయించారు.

త్వరలోనే పనులను ప్రారంభిస్తాం...
పేరు : పి సతీష్ రెడ్డి మునుగోడు పంచాయతి రాజ్ ఏఈఈ

మండలంలోని వివిధ వివిధ గ్రామాలకు రహదారుల నిర్మాణం 7 రోడ్లకు 10 లక్షల పైచిలుకు నిధులు మంజూరయ్యాయి. నిర్మాణం పనులు చేపట్టేందుకు టెండర్లను పిలిచి త్వరలోనే పనులను ప్రారంభిస్తాం . గతంలో మంజూరై నిలిచిపోయిన పనులకు నిధులు మంజూరైనాయి . 18 కోట్ల పనుల ను కూడా పూర్తి చేస్తాం.

సీఎం పాదయాత్ర సభాస్థలిని పరిశీలించిన ఎంపీ,ఎమ్మెల్యేలు



నవతెలంగాణ-వలిగొండ రూరల్

మూసీ పునరుజ్జీవం కోసం మూసి ప్రక్షాళనలో భాగంగా ఈ నెల 8 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండలంలోని సంగెంసమీపంలోని మూసీ త్రివేణి సంగమం వద్ద పాదయాత్ర చేయనున్న స్థలాన్ని, సభా స్థలిని మంగళవారం భువనగిరి ఎంపీచామలకిరణ్ కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి, కలెక్టర్ హనుమంతరావు, డీసీ రాజేష్‌చంద్రతో కలిసి పాదయాత్ర స్థలాన్ని, సభాస్థలిని పరిశీలించారు. పాదయాత్ర ప్రాంతంలో, సభాస్థలి వద్ద పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి,బీసీ వెల్ఫేర్ అధికారి యాదయ్య, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి,ఏసీపీ మధుసూదన్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారి లావణ్య, రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు ,కల్లూరి మల్లేశం తెలిపారు. ఈవిషయమై కలెక్టరేట్ ముందు భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు.భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములుఅధ్యక్షతన జరిగిన ధర్నాలో వారు మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమబోర్డులో పేరుకుపోయిన క్లయిమ్‌లను పూర్తి చేయాలన్నారు.గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలని ,ఆరోగ్య భద్రత కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లలో ఇండ్లు లేని భవన నిర్మాణ కార్మికులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలన్నారు.ఇంటి నిర్మాణాలలో స్థానిక భవన నిర్మాణకార్మికులతో పనులు చేయించాలని, ప్రతీ కార్మికుడికి ద్విచక్ర వాహనం ఇవ్వాలని కోరారు.పెరిగిన ముడి సరుకుల ధరలు తగ్గించాలి. నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలన్నారు.పలు డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా కార్మికులను సమీకరించి పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు మాట్లాడుతూ సాంకేతిక లోపం మూలంగా నూతనంగా కార్మికులకు లేబర్ కార్డులు నమోదు కావడంలేదన్నారు. కార్మికులకు చేసే వైద్య పరీక్షల్లో నాణ్యత లేకుండా ఏజెన్సీలు అవినీతికి పాల్పడుతున్నా ప్రభుత్వం ,అధికార యంత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు.ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏఓ జగన్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా,జిల్లా కమిటీ పోతరాజు జహంగీర్, జిల్లా నాయకులు తూటి వెంకటేశం వంగాల మారయ్య,జుంపాల మహేష్ ,రాసాల రమేష్ ,ఎస్‌కే శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

వీరశైవ కులాన్ని వీరశైవ లింగాయత్ లింగ బలిజగా నమోదు చేయాలి



నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్రంలో వీరశైవ కులానికి రకరకాల పేర్లు ఉండడంతో తాము ఆర్థికంగా సామాజికంగా నష్టపోతున్నామని రాష్ట్ర ప్రభుత్వం తమ కులాన్ని వీరశైవ లింగాయత్, లింగ బలిజగా నమోదు చేయాలని కుల సంఘం అధ్యక్షులు ఆరాణి సోమరాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క వీరశైవులు తమ కులాన్ని వీరశైవ లింగాయత్ లింగ బలిజ గా నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా లో ఎన్ని సంఘాలు ఉన్నా అన్ని సంఘాలు ఏకతాటికి వచ్చి తమ కులం పేరుని వీరశైవ లింగాయత్/ లింగ బలిజలుగా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సుంకరి ప్రసాద్, తిరుమలగిరి మండల అధ్యక్షులు స్వాతి సోమేశ్వర్, ఉపాధ్యక్షులు సిరిగిరి సోమరాజు, కార్యదర్శులు సిరిగిరి ఉపేందర్, స్వాతి రవి, సిరిగిరి కోటిలింగం, స్వాతి వినయ్, నాగరాజు, రవికిరణ్ పాల్గొన్నారు.


యువతిని వేధిస్తున్నాడని దాడి.. యువకుడు ఆత్మహత్య !



నవతెలంగాణ-కోదాడరూరల్

ఓ యువతిని వేధిస్తున్నాడని ఆరోపిస్తూ కొందరు యువకులు దాడి చేయడంతో ఓ యువకుడు పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని కూచిపూడి తండా గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కూచిపూడితండా గ్రామానికి చెందిన తేజావత్ సాయిభగవాన్(24) పట్టణంలోని ఓ పూలదుకాణంలో పనిచేస్తువున్నాడు. సోమవారం రాత్రి సుమారు11 గంటల సమయంలో తాను పనిచేసే దుకాణం వద్దకి బాలాజి నగర్‌కి చెందిన పవన్, నందులాల్, సిద్దు, నవీన్, కూచిపూడి తండాకి చెందిన సాయి, ఇంకా కొంతమంది వచ్చి పవన్ చెల్లెల్ని ప్రేమ పేరుతో వేధిస్తున్నావంటూ.. అట్టి విషయంలో మాట్లాడుదామని రమ్మనగా సాయిభగవాన్, ఇతని స్నేహితుడు ప్రకాశ్‌లు ఒకే బండిపై కోదాడలోని హుజూర్ నగర్ ఫ్లైఓవర్ సమీపంలోకి రాగానేపై వారందరూ సాయి భగవాన్‌పై దాడి చేశారు. దీంతో సాయి భగవాన్ కూచిపూడి తండాకి వచ్చి అవమానభారంతో ఇంటిలో ఉన్న పురుగుల మందు తాగాడు. అది గమనించిన కుటుంబసభ్యులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం మధ్యాహ్నం మృతిచెందాడు. మృతుని తల్లి తేజావత్ లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

ఇంటింటి కుటుంబ సర్వేకు సహకరించాలి



- కమిషనర్ బోళ్ల శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బోళ్ల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం రాత్రి స్థానిక మున్సిపల్ సమావేశం మందిరంలో ఎన్యూమరేటర్లకు సూపర్ వైజర్ లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా ఇంటి వద్ద కు వచ్చే ఎన్యూమరేటర్ కు సరైన సమాచారం అందించి పట్టణభివృద్ధికి సహకరించి సర్వేను విజయవంతం చేయాలని కోరారు. కుటుంబ గణన కూడా పట్టణంలో పూర్తి అయిందన్నారు. ఇప్పటికి గృహాలకు స్టిక్కరింగ్‌తో పాటుగా గృహ యజమానుల పేర్లు కూడా నమోదు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. సర్వే కు తమ ఇళ్ల వద్దకు రాకుంటే సమాచారం ఇవ్వాలన్నారు. కుటుంబ సభ్యుల సర్వే ఈనెల 9న ప్రారంబం అవుతున్నట్లు తెలిపారు. 285 ఎన్యూమరేషన్ బ్లాక్ లకు గాను 260 మంది ఎన్యూమరేటర్లు, 30మంది సూపర్ వైజర్ లు విధుల్లో ఉండి 39800 గృహలను సర్వే చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశం లో ఈ ఈ కిరణ్, డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, మాస్టర్ ట్రైనర్ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.



లిటిల్‌ఫ్లవర్‌లో కెరియర్ గైడెన్స్‌పై సెమినార్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని హౌసింగ్ బోర్డులోగల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో 9, 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం కెరియర్ గైడెన్స్‌పై సెమినార్ నిర్వహించారు. ప్రముఖ వెలాసిటి ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ హైద్రాబాద్ వారి సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. భవిష్యత్తులో ఏం చదువుకోవాలని, ఏ కోర్సు ఎంచుకోవాలి వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. అదేవిధంగాగత సంవత్సరం పదవ తరగతిలో 10, 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఎంఈవో లావూరి బాలునాయక్ బహుమతులుఅందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్స్ వెలాసిటి ఎడ్యుకుషన్ సొల్యూషన్స్ ముఖ్య కార్య నిర్వహణాధికారివివికెరామన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్, హెడ్‌మాస్టర్ సుజయ్‌కుమార్, వక్త పవన్‌కుమార్, చెన్నూరి రవికుమార్,గూడూరు శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



చేనేత మిత్ర పొదుపు పథకాన్ని పునరుద్ధరించాలి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

చేనేత మిత్ర పొదుపు పథకాన్ని పునరుద్ధరించి, చేనేత కార్మికులకు రుణమాఫీని చేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తడక రమేష్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు డిమాండ్ చేశారు.మంగళవారం చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామన్‌తో కలిసి చేనేత మిత్ర పొదుపు పథకం పూర్తి చేసి చేనేత కార్మికులకు డబ్బులు ఇప్పిచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు ప్రతి చేనేత కార్మికునికి నేరుగా అకౌంట్‌లో రూ.3వేలు వేయాలని చేనేత కార్మికులను పోచంపల్లిలో బ్యాంకుల వాళ్లు కార్మికులను పొదుపు స్కీం డబ్బులు ఓల్డ్ పెట్టి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



12న సీపీఐ(ఎం) మండల మహాసభ

నవతెలంగాణ- చిట్యాల

ఈ నెల 12న సీపీఐ(ఎం) 8వ మండల మహాసభ గుండ్రాంపల్లి గ్రామంలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య తెలిపారు. మంగళవారం స్థానికంగా మండల మహాసభ కరపత్రాలను వారు విడుదల చేసి మాట్లాడారు. ఈ మహాసభకు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి తదితర నాయకులు హాజరై ప్రసంగించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు కత్తుల లింగస్వామి,నెలికంటి నర్సింహా, యం డి జహంగీర్, శాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, పిన్నింటి.నారాయణరెడ్డి, రత్నం యాదయ్య,అరురి శంభయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం



నవతెలంగాణ - చండూరు

ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూనే సమాస మాజ స్థాపనకు ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం మున్సిపల్ పట్టణంలో జరిగిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.నల్గొండ జిల్లాను సస్యశ్యామల చేసే శ్రీశైలం సొరంగం మార్గం, డిండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించకపోవడం వల్ల పనులు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదు అన్నారు. కేంద్రంలో బీజేపీఅధికారంలోకి వచ్చిన నాటి నుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దీవాలి తీయించాయన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షగా మారిందన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగులకు ఉద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సీనియర్ నాయకులు చిటిమల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో సీపీఐ (ఎం) నల్గొండ జిల్లా మహాసభలు

డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో మిర్యాలగూడలో సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా మహాసభలను నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం తెలిపారు. మంగళవారం గట్టుప్పల మండలకేంద్రంలో నిర్వహించిన మండల జనరల్ బాడీ సమావేశంలో జిల్లా మహాసభల కరపత్రాలు విడుదలసి మాట్లాడారు. దేశవ్యాప్తంగా బీజేపీని నివారించడానికి, మతతత్వాన్ని ముందుకు రాకుండా ఇండియా బ్లాక్ ఏర్పాటు చేసి లౌకిక ప్రజాస్వామ్య విలువలతో కూడిన కూటమిని ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలకు రైతు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా ఎకరాకు రూ. 7500 ఇవే కాకుండా ఇచ్చిన వాగ్దానాలు చాలా ఉన్నాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం , మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, టేకుమట్ల కృష్ణ ,రావుల నరసింహ, బి శివకుమార్ ,వల్లూరి శ్రీశైలం ,పర్సబోయిని యాదగిరి ,కర్నాటి వెంకటేశం ,ఖమ్మం రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూ రిజిస్ట్రార్‌గా ఆచార్య అల్వాల రవి

- నిరుపేద కుటుంబం నుండి రిజిస్ట్రార్ స్థాయికి
- రచయితగా అల్వాల్ రవి..ఆరు పుస్తకాలు రచన



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ విభాగం అధ్యాపకులు ఆచార్య ఆలువాల రవికి పూర్తి బాధ్యతల రిజిస్ట్రార్‌గా నియమిస్తూ ఉపకులపతి ఆచార్య ఖాజా ఉత్తర్వులు జరిచేసారు. ఈ సందర్భంగా ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించి అంకితభావంతో పనిచేసి విశ్వవిద్యాలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. మొట్టమొదటిసారి ఎంజియూ అధ్యాపకునికి అవకాశం రావడం, ఆది నుండి పాలన వ్యవహారాల్లో చురుకైన పాత్ర పోషించడం, సమస్యలపై పూర్తిస్థాయి అవగాహన ఉన్న దృష్ట్యా మరింత బాధ్యతగా ముందుకు సాగాలని సూచించారు.

నిరుపేద కుటుంబం నుండి రిజిస్ట్రార్ స్థాయికి

నల్లగొండ జిల్లా వాస్తవ్యులు అయిన ఆచార్య అల్వాల రవి, నిరుపేద కుటుంబం నుండి వచ్చి అక్షరాన్ని ఆలంబనగా చేసుకొని తనకు తాను మలుచుకుంటూ ఆచార్యుడిగా ఎదిగిన క్రమం స్ఫూర్తిదాయకం. సర్వేల్ సాంఘిక సంక్షేమ పాఠశాలలో విద్యనభ్యసించి, ఎన్జీ కళాశాల నల్లగొండలో పట్టబద్రుడై, ఎంబీఏ , పీహెచ్‌డీ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పట్టా పొందారు. ఎంజీయూలో నియామకం తర్వాత కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ గా, ఆడిట్ సెల్ డైరెక్టర్ గా, ఉపకులపతి యొక్క ప్రత్యేక అధికారిగా, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రస్తుతం సేవలందిస్తున్నారు.

రచయితగా అల్వాల్ రవి..

ఆచార్య అల్వాల రవి యొక్క పర్యవేక్షణలో నలుగురు పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఆన్లైన్ పేమెంట్ విధానంపై రవి ఒక పేటెంట్ హక్కును కలిగి ఉన్నారు. ఆచార్య రవి ఇప్పటివరకు ఆరు పుస్తకాలు రచించి, నాలుగింటికి సంపాదకత్వం, 20 కు పైగా సిద్ధాంత పత్రాలను వివిధ సెమినార్లలో సమర్పించారు. నేషనల్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ శాశ్వత సభ్యునిగా, ఐసెట్, ఎడ్సెట్, ఎంసెట్ కో కన్వీనర్ గా, యూజీసీ అటానమస్ కమిటీ ఎన్జీ కళాశాల సభ్యునిగా కొనసాగుతున్నారు. సామాజిక స్పృహ కలిగి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తూ, వ్యక్తిగత పరిచయాలను అనుసంధానం చేస్తూ, వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలకు చొరవ చూపి విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

సంజీవిని ట్రస్ట్ ద్వారా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయడం, కామినేని వైద్య కళాశాల , బెటాలియన్ తో అవగాహన ఒప్పందాలు, వివిధ శాఖలకు బంగారు పథకాలు,పీఠాల ఏర్పాటుకు విశేషంగా కృషి చేశారు. ఆది నుండి విధానపరమైన నిర్ణయాల్లో కీలకంగా వ్యవహరిస్తూ విశ్వవిద్యాలయ సర్వతో ముఖాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న తమ సహాధ్యాపకుడి సేవలు గుర్తించి పూర్తిస్థాయి రిజిస్ట్రార్ గా నియమించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్స్ డా ప్రేమ్‌సాగర్ అరుణప్రియ , డా మారం వెంకటరమణారెడ్డి, సుధారాణి, ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, డా మిరియాల రమేష్, డా దోమల రమేష్ తదితర అధ్యాపకులు ,అధికారులు అభినందనలు తెలిపారు.

పట్టపగలే మహిళ గొంతు కోసి పరార్

- మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడి

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టపగలే ఓ మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి గొంతు కోసి పరారైన ఘటన మంగళవారం కోదాడలో పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం శేషకాని రేణుక వాళ్ళ ఇంట్లో ఉండగా.. గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లో చొరబడి విచక్షణారహితంగా కోసి పరారయ్యాడు. కాగా రేణుక కేకలు విని చుట్టుపక్కల వారు వచ్చి రక్తపు మడుగులో ఉన్న రేణుకను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో సూర్యాపేట ఏరియా హాస్పిటల్ తరలించినట్లు స్థానికులు తెలిపారు. దాడికి కారణాలు తెలియరాలేదు. కాగా రేణుక భర్త సతీష్ బైక్ మెకానిక్ పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై కోదాడ టౌన్ ఎస్సై సైదులును వివరణ అడగ్గా నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం, దుబ్బాక, పల్లివాడ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలుకేంద్రాలను తహసీల్దార్ మంగళవారం సందర్శించి, ధాన్యం రాశులను, తూకాలను పరిశీలించారు. నిర్వాహకులను వివరాల అడిగి తెలుసుకున్నారు. రైతులతో ముచ్చటించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి రైతులు తేమశాతాన్ని సరిచూసుకోవాలని సూచించారు. తొందరపడకుండా క్రమ పద్ధతిలో ధాన్యాన్ని అమ్ముకోవాలని, నిర్వాహకులను ఇబ్బందుల గురిచేయొద్దని ఆయన తెలిపారు. తూకం వేసిన బ్యాగులను వెనువెంటనే ఎగుమతి చేయాలని తెలిపారు. ప్రతి దాన్యపు గింజను కొనుగోలు చేస్తామని ఎవరు కూడా ఆందోళన చెందవద్దన్నారు.ఆయన వెంట సిబ్బంది తదితరులు ఉన్నారు.



హామీలను అమలు చేయాలి

- మొదటి తారీకు జీతాలు తప్ప ఏ సమస్య పరిష్కారం కాలేదు
- 19న కలెక్టరేట్ల ఎదుట ధర్నా
- టాప్రా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.లింగా అరుణ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం పెన్షనరకు ఇచ్చిన హామీలను అమలుపరచాలని టాప్రా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ లింగా అరుణ డిమాండ్ చేశారు.తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా సబ్ ట్రెజరీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం డిటిఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగాల అరుణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కరించ బడటం లేదని ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన తక్షణం పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. కానీ ప్రభుత్వం ఏర్పడి దాదాపు 11 నెలల కాలమైన సమస్యలలో కేవలం నెల మొదటి తేదీకి వేతనాలు, పెన్షన్లు చెల్లించడం తప్ప మరేవి పరిష్కరింపబడలేదని ఆరోపించారు. పెండింగులు ఉన్న 5 డిఏలలో కేవలం ఒకటి మాత్రమే ఇస్తానని ప్రకటించడం తో పట్ల ఉద్యోగులు, పెన్షనర్ల ను నిరాశ, నిస్పృహలకు లోనయ్యారని పేర్కొన్నారు. ఈ నెల 19న రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు పెన్షనర్ల ధర్నా కార్యక్రమం ఉంటుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కుబేర్ లో పెండింగ్ బిల్లులను చెల్లించాలని 30 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి ని ప్రకటించాలని, పెన్షనర్ల సివిపి మినహాయింపులను 12 సంవత్సరాలకు కుదించాలని, ఉద్యోగులకు, పెన్షనర్లకు నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ స్కీమ్ కింద అమలు చేయాలని, 398 రూపాయల తో నియామకమైన స్పెషల్ టీచర్ల సర్వీస్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేస్తూ పెన్షన్ బెనిఫిట్ పొందుటకు వీలుగా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్గొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ మాట్లాడుతూ సీనియర్ సిటిజనులకు ఆర్టీసీ ప్రయాణ టికెట్లలో 50 శాతం రాయితీ కల్పించాలని, పెన్షనర్ల కు కూడా తెలంగాణ పారితోషకం ప్రకటించాలని, టాప్రా సంఘానికి గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, జిల్లా కోశాధికారి ఎండి. అబ్దుల్ ఖాదర్ , రాష్ట్ర కమిటీ సభ్యులు వనం వాణిశ్రీ, వాడపల్లి రమేశ్, జిల్లా కార్యదర్శి గూండాల బిక్షమయ్య , పి. వెంకట్ రెడ్డి, సిహెచ్ బిక్షమయ్య, టి. కౌ%శీ%సల్య, రబియా బేగం, ఎండి. జబ్బార్, కాలం అనంతరెడ్డి, ఆర్ వెంకటేశం పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఈ నెల 9న జరిగే ఆ పార్టీ ఎనిమిదవ మండల మహాసభ కరపత్రాన్ని ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ ఇప్పటికే రైతులు పండించిన పంట చేతికి వచ్చినా కానీ సరైన మార్కెట్ సౌకర్యం లేక పోవడం వల్ల పొలాల మధ్యనే ధాన్యం ఆరబోసి ఎదురు చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సీజన్ లో అకాల వర్షాలు రావడంతో వరి పంట దిగుబడి తగ్గిందని పెట్టిన పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి వుందన్నారు. సిఎం రేవంత్ ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తామని చెప్పడంతో పాటు, సన్న వడ్లు పండించిన వారికి క్వింటాల్ కు ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తానని హామీ ఇవ్వడంతో రైతాంగం సన్న వడ్లు ఎక్కువగా సాగు చేశారని వారికి బోనస్ ఐదు వందల రూపాయలు వెంటనే ఇవ్వాలని నెమ్మాది కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఋణమాఫీ చేస్తామని వాగ్దానం చేశారని కానీ 18 వేల కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకున్నారని నెమ్మాది విమర్శించారు. రైతు భరోసా కింద ఎకరాకు పదిహేను వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పకుండా అమలు చేయాలని నెమ్మాది కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, సీనియర్ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి బుచ్చి రాములు, భిక్షం, శేఖర్, వెంకన్న పాల్గొన్నారు.

తేమను పరిగణలోకి తీసుకోకుండా మద్దతు ధర కల్పించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగర్జున

నవతెలంగాణ-మర్రిగూడ

వరి,పత్తి పంటలకు తేమను పరిగణలోకి తీసుకోకుండా మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోనిఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంటను కొనుగోలు చేసిన తర్వాత ఆలస్యం చేయకుండా వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు.పత్తి రంగు మారిందని ధరను తగ్గిస్తూ,డిజిటల్ కాంటాలు పెట్టి తూకాలలో దళారులు రైతులను మోసం చేస్తున్నారన్నారు.దళారులు రాజ్యమేలుతున్నారని దళారుల బారిన పడకుండా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని అన్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక,అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం



చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం మహాసభలకు ఏర్పాట్లు చేసుకొని,భవిష్యత్ కార్యాచరణలో ఉద్యమాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎం పార్టీ నాంపల్లి,మర్రిగూడ మండల కార్యదర్శులు నాంపల్లి చంద్రమౌళి,ఏర్పుల యాదయ్య కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బొట్ట శివకుమార్, మండల కమిటీ సభ్యులు వాస్పాక ముత్తిలింగం, దేవయ్య,నీలకంఠం రాములు,కొట్టం యాదయ్య,దామెర లక్ష్మి,గిరి విష్ణు,ఆయిల్ కృష్ణయ్య, గడగోటి వెంకటేష్,పిట్టల రమేష్,గిరి వెంకటయ్య,పల్లపు రాజు,తదితరులు పాల్గొన్నారు.

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దుచేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పడితే మా జీవితాలు బుగ్గిపాలవుతాయని ఆందోళన చెందుతున్న రామన్నపేట ప్రజలకు సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టనివ్వబోమని అనుమతులు రద్దు చేస్తామని ప్రకటించి యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి అడుగు పెట్టాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని కొమ్మాయిగూడెం, రామన్నపేట గ్రామాల్లోని ధాన్యం కొనుగోలుకేంద్రాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు.ఇటీవల వర్షాలకు మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోలో ఫోజుల కోసం దాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించి అలంకారప్రాయంగా మార్చారని ఆరోపించారు. ప్రజల కోరిక మేరకు అంబుజా సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేసి అక్కడ ఉన్న ప్రభుత్వ భూమిని నిరు పేదలకు పంచాలన్నారు. ఆయన వెంట. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్ బందెల రాములు, మాజీ ఎంపీటీసీలు సిల్వేర్ అశోక్, మాజీ వేమవరం సుధీర్‌బాబు, సాల్వేర్ అశోక్, గొరిగే నర్సింహ, బాలగోని నర్సింహ,ఎండి అమేర్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు బద్దుల రమేష్, మిర్యాల మల్లేశం, లవణం రాము, బొడ్డు అల్లయ్య, జాల అమరేందర్‌రెడ్డి, ఆవుల శ్రీధర్, ఎండి అజాజ్, బుర్ర శ్రీశైలం, మోటి రవీందర్, బొడ్డుపల్లి రాజు, మోటె నరేష్, గుజ్జల సంజీవరెడ్డి, నల్లసైదులు, కొండగడప చింటూ, బాసని రాజు ఉన్నారు.

పశుగర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖల సహకారంతో పశు గర్భకోశవ్యాధి చికిత్స శిబిరం, కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన దూడల ప్రదర్శన మరియు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా పశు గణభివృద్ధి సంస్థ -నల్గొండ సహాయ సంచాలకులు డా బి వెంకన్న, డా. రాజశేఖర్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ శిబిరంలో 45 ఎదకు రాని, 26 ఎదకు వచ్చి గర్భం దాల్చని పశువులని నిపుణులు, పశు వైద్యులచే పరీక్షించి చికిత్స నిర్వహించారు. అలాగే 185 పశువులన్నిటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న, అనంతారం పశువైద్యాదికారి యర్రంశెట్టి కిరణ్, పొనుగోడు పశువైద్యాధికారి శ్రీకాంత్, గోపాలమిత్ర సూపర్వైజర్ లింగయ్య, గోపాలమిత్రలు మాతంగి సైదులు, మహబూబ్ అలీ, నగేష్, వెంకన్న, మల్లికార్జున్ పాల్గొన్నారు.

17న సెకండ్ ఏఎన్ఎంల ప్రథమ మహాసభ

నవతెలంగాణ-గరిడేపల్లి



ఈనెల 17న శంషాబాద్లో నిర్వహించే సెకండ్ ఏఎన్ఎంల ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని సెకండ్ ఏఎన్ఎంల సంఘం మండల మండల అధ్యక్షురాలు కవిత కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో పిహెచ్ఓ తీగల నరసింహకు మహాసభ కరపత్రాన్ని అందజేసి మాట్లాడారు. సెకండ్ ఏఎన్ఎంను రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు 100శాతం గ్రాస్ శాలరీని అమలు చేయాలని, 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌తో పాటు లైఫ్ ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వమే కల్పించాలని, 18 సంవత్సరాలుగా సెకండ్ ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న ప్రభుత్వం ఇంతవరకు రెగ్యులర్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ రాజకుమారి సైదమ్మ అరుణ పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి



వ్యవసాయ మార్కెట్ కమిటీ తిరుమలగిరి పరిధిలో పత్తి కొనుగోలు కేంద్రాలను సోమవారం సాయంత్రం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పత్తి తేమశాతం 8శాతం నుండి 12శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. దళారులకు పత్తి అమ్మి నష్టపోకుండా ప్రభుత్వ మద్దతు ధర రూ.7521 పొందాలని తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో మండల పార్టి అధ్యక్షులు కౌన్సిలర్ వై. నరేష్, సంతోషిమాత జిన్నింగ్ మిల్ యాజమాన్యం, సిసిఐ తిరుమలగిరి సెంటర్ ఇంచార్జి బైలాల్ గిరీష్, మార్కెట్ కార్యదర్శి డి.శ్రీదర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాగంటి రాములు పాల్గొన్నారు.

రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

నవతెలంగాణ-మోత్కూర్



రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతుధర పొందాలని ఆలేరు వ్యవసాయ సహాయ సంచాలకులు పద్మావతి అన్నారు.మోత్కూర్ సహకార సంఘం ఆధ్వర్యంలోని మంగళవారం వరి ధాన్యపు(సన్న రకం)కొనుగోలుకేంద్రాన్ని ఆమె సహకార సంఘం చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఏడీఏ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతుధర,బోనస్‌ను పొందాలన్నారు.రైతులకు ఇబ్బందులు లేకుండా త్వరగా కొనుగోళ్ల ప్రారంభించాలని కొనుగోలు కేంద్రం సిబ్బందిని ఆదేశించారు.అనంతరం రిజిస్టర్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కీర్తి, వ్యవసాయ విస్తరణ అధికారి గోపినాథ్,సంఘం సీఈఓ వరలక్ష్మి, కొనుగోలుకేంద్రం సిబ్బంది కిషన్,సురేష్,సందీప్, మార్కెట్ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

మత్స్యకార కుటుంబాల ఆర్థిక బలోపేతానికి చేప పిల్లలు పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

మత్స్యకార కుటుంబాల ఆర్థిక బలోపేతానికి ఉచిత చేపల పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామ చెరువులో కలెక్టర్ ఎం.హనుమంతరావుతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపల పెంపకమే జీవనాధారంగా బతుకుతున్న మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు నింపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, డీసీపీ రాజేష్‌చంద్ర, ఆండీఓ వి.శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మల్లయ్య, మత్స్య కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్‌బాబు, మత్స్య శాఖ ఏడీఏ ఎం.రాజారాం, కాంగ్రెస్ నాయకులు జినుకల ప్రభాకర్, పూస బాలకిషన్, గంగుల వెంకట రాజారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, మదర్‌డెయిరీ మాజీ చైర్మెన్ గంగుల కృష్ణారెడ్డి, మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు పుంటికూర శంకరయ్య గాలి నర్సింహ,, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, గర్దాసు సురేష్, తదితరులు పాల్గొన్నారు.



ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ర్యాలీ

నవతెలంగాణ-చౌటుప్పల్



ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా కార్యక్రమంలో భాగంగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు పాండాల మల్లేశ్‌గౌడ్ మాట్లాడారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12వేల ఆర్థికసాయం ఇస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు హామీ అమలుకాలేదన్నారు. ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్ ప్రవేశపెట్టడం వల్ల ఆటోలకు కిరాయిలు లేక రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, ఎట్టయ్య, కుమార్, శ్రీనివాస్, సంజీవ, సైదులు, లింగస్వామి, గాలిబ్, వెంకటస్వామి, మల్లయ్య, చంద్రం, ఇర్ఫాన్, రాఘవేంద్ర, స్వామి, శ్రీశైలం, గణేశ్ పాల్గొన్నారు.

నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు స్థానిక మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డులో వీధి వీధి తిరుగుతూ కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నెలకొన్న విద్యు త్, తాగునీరు, వీధిలైట్లు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఇబ్రహీం, సలీం, శ్రీధర్ పాల్గొన్నారు.

నేటి నుండి ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే


- ఈ నెల 6 నుండి 30తేదీలోపు జిల్లాలో 2,47,354 ఇండ్లు
- 1938 మంది ఎన్యూమరేటర్ల నియామకం
- పీఎస్‌ల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లతో సర్వే
- సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి స్టిక్కర్

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభించనున్నది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా జిల్లాలోని అన్ని ఇండ్లను సర్వే చేయిస్తారు. జిల్లాలో 2,47,354 ఇండ్ల సర్వే కోసం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఇతర శాఖల సిబ్బందితో కలిపి 1938 మందిని నియమించారు. ప్రధాన, ఉప ప్రశ్నలతో కలిపి మొత్తంగా 75 అంశాలపై వివరాలు సేకరిస్తారు. ఏ రోజుకారోజు మండల స్థాయిలో వివరాలను ఆన్‌లైన్ చేయనుండడంతో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న వారు, ఇంకా మిగిలిన అర్హుల వివరాలు లెక్క తేలుతుంది. ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు ఈ సర్వే కీలకంగా మారనుంది.


పదేండ్ల తర్వాత ఇంటింటికి...

2011లో జన గణన జరిగింది. 2014 లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేశంలో సంచలనం సృష్టించే విధంగా సమగ్ర కుటుంబ సర్వే జరిగినది. మళ్లీ 10 ఏండ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వే చేయిస్తోంది. జిల్లాలో ఇళ్లలను 6, 7,8 వ తేదీల్లో గుర్తిస్తారు. ఆతర్వాత 9 వ తేదీ నుంచి ఎన్యూమరేటర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి సర్వే మొదలుపెడతారు. జనగణన సమాయన చేసినట్లుగా 150 ఇండ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్(ఈబీ)గా తీసుకుంటున్నారు. ఒక్కొక్కరు రోజుకు పది ఇండ్ల చొప్పున పదిహేను రోజుల్లో 150 ఇండ్ల సర్వే పూర్తి చేయాలి. పాత జనాభా లెక్కల ప్రకారమే ఈబీలను పరిగణనలోకి తీసుకున్నారు. జనాభా పెరిగినందున ఎన్యూమరేషన్ బ్లాక్‌లోనే 250 ఇండ్లు ఉంటే మొదటి 150 ఇండ్లకు ఒకరు, మిగతా 100 ఇండ్లకు ఇంకో ఎన్యూమరేటర్‌ను నియమించి దీనిని 100/ఏ, 100/బీగా గుర్తిస్తారు.



కుటుంబానికి అరగంట

సర్వేపై ఇటీవల పైలట్ ప్రాజెక్టు నిర్వహించారు. భువనగిరి మున్సిపాలిటీ అర్బన్ కాలనీతో పాటు జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో ఒక్కో కాలనీని తీసుకొని పైలట్ ప్రాజెక్టు నిర్వహించారు. ప్రశ్నావళిలో 75 ప్రశ్నలు ఉండడంతో ఒక్కో ఇంట్లో సేకరించడానికి అర గంట సమయం పట్టింది. రోజుకు పది ఇండ్ల చొప్పున 15 రోజుల్లో ఎన్యూమరేటర్ సర్వే పూర్తిచేయాలి. సర్వే చేసిన ప్రతీ ఇంటికి స్టిక్కర్ వేస్తారు. అలాగే, ఎన్యూమరేటర్లకు స్టేషనరీతో కూడిన బ్యాగ్ ఇస్తున్నారు.



ప్రాథమిక పాఠశాలల టీచర్లతో...

సర్వేకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల1249 మందిని తీసుకున్నాం. మొత్తంగా ఎన్యూ మరేటర్లలో వీరు 50 శాతం ఉంటారు.ఒక పూట పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనం అనంతరం సర్వేలో పాల్గొనాలి. అలాగే, అంగర్‌వాడీ టీచర్లు , సీఆర్పీలు, వీఓఏలు, పంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల సిబ్బంది ఉంటారు. వీరంతా రెగ్యులర్ ఉద్యోగులనే తీసుకున్నారు.2011 జనగణన ప్రకారం జిల్లాలో 1746 ఎన్యూమరేషన్ బ్లాక్‌లు ఉన్నాయి. ప్రస్తుత జనాభా ప్రకారం 1800 బ్లాక్‌లు వచ్చాయి

ఏ రోజుకారోజు ఆన్‌లైన్

సర్వే వివరాలను ఏ రోజుకారోజు మండలాల వారీగా ప్రణాళిక అధికారుల పర్యవేక్షణలో పది మంది ఆపరేటర్లతో ఆన్‌లైన్ చేయిస్తారు. మొత్తంగా 20రోజుల్లో డేటా ఎంట్రీ పూర్తవుతుంది.ఆతర్వాత సమగ్ర వివరాలను ప్రభుత్వానికి పంపిస్తారు.ఈ సర్వే ద్వారా జిల్లాలో ఇండ్లు, జనాభా.. ఇతర వివరాలన్ని స్పష్టంగా తెలిసిపోతాయి.

పదిమందికి ఒక సూపర్‌వైజర్

పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ చొప్పున 194 మందిని కేటాయించారు.జిల్లాలోని 17 మండలాలకు ప్రతి మండలానికి ఎంపీడీఓను నోడల్ అధికారిగా, ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. జిల్లాలోని 6 మున్సిపాలిటీలకు మున్సిపల్ కమిషనర్‌లను నోడల్ అధికారిగా నియమించారు.

కలెక్టర్లే కీలక పాత్ర.

అంగన్వాడీ టీచర్లకు నోటీసులు

సర్వేలో కలెక్టర్లు కీలకపాత్ర పోషించనున్నారు ఇప్పటికే యుద్ధప్రతిపాదికన సర్వేకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేయగా అవసరమైన సామగ్రిని కలెక్టరేట్‌లో సిద్ధం చేశారు సర్వే చేసేఎన్యూమేటర్ సూపర్వైజర్లను గుర్తించారు. వీరికి ఎన్యూమేటర్ బ్లాక్ (ఈబి) నిర్దేశించారు.షెడ్యూలు, స్టిక్కర్లు, ఇండ్ల జాబితా అందజేశారు.సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమంలో భాగంగా పాల్గొనని ఏడుగురు అంగన్వాడీలకు కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసులు అందజేశారు.

అభివృద్ధికి ఈ లెక్కలే ఆధారం.

కలెక్టర్ హనుమంతరావు

ప్రస్తుతం చేస్తున్న సర్వే కేవలం జనాభా లెక్కల కోసమే కాదు.ఎవరు ఎక్కడ ఉన్నారు. ఎక్కడ వెనుకబడిపోయారు అనేది తేలితే ఎక్కడ అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వానికి స్పష్టత వస్తుంది. అభివృద్ధి పనులే కాక పథకాల అమలు ఈ లెక్కలతో సాధ్యమవుతుంది. ఈ సర్వే సమాచార సేకరణ మాత్రమే తప్ప పథకాలేవీ రద్దు కావని ప్రజలు గుర్తించాలి. చాలామందికి సరైన ఆధారాలు లేక ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారు. ఇప్పుడు సర్వేతో ఇది సులభమవుతుంది. సర్వే చేసే ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే సమాచారం ఇచ్చి ప్రజలు అన్ని పత్రాలు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పిస్తారు. తద్వారా నిర్దేశిత సమయంలో సర్వే పూర్తవుతుంది.

డయాలసిస్ హెపటైటిస్ -బి మెషిన్‌ను అందుబాటులో ఉంచాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి చికిత్స కోసంవస్తున్న కిడ్నీ బాధితుల సమస్య పరిష్కారం కోసం డయాలసిస్ హెపటైటిస్ -బి మెషిన్ ను అందుబాటులో ఉంచాలని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ నాయకులూ డిమాండ్ చేసారు. మంగళవారం ఏరియా హాస్పిటల్స్ సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు పరశురాములు, కుర్ర సైదానాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు దామరచర్ల ప్రాంతంలో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, పారిశ్రామిక ఇండస్ట్రీల వల్ల వచ్చే కాలుష్యం ద్వారా నీరు గాలి కలుషితమై రోజురోజుకు కిడ్నీ బాధితులు పెరిగిపోతున్నారన్నారు. కిడ్నీ సమస్యతో మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కు చికిత్స కోసం వస్తున్న బాధితులకు డయాలసిస్ హెపటైటిస్-బి మెషిన్ లేకపోవడం వల్ల సరైన వైద్య సౌకర్యం కల్పించకుండా నల్గొండ, నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొంతమంది బాధితులు ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకొని వైద్యం చేయించుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారితే వైద్యరంగం బలోపేతమైతదని భావించిన పేద ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారిందన్నారు. ఈ విషయంపై ప్రభుత్వ వైద్య స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని డయాలసిస్ హెపటైటిస్-బి మెషిన్‌ను మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ లో అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్, డీవైఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వదూద్, ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి న్యూమాన్, నాయకులు వినయ్, వెంకటేష్, రవి, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.





ఉపాధ్యాయుల గొంతుక అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-చిట్యాల

ఉపాధ్యాయుల, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించుకోవలసిన అవసరముందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ పిలుపునిచ్చారు. మండలంలోని మంగళవారం పలు ఉన్నత పాఠశాలలు సందర్శించి అర్హత కలిగిన ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ప్రస్తుతం అలుగుబెల్లి నర్సిరెడ్డి చేస్తున్న నిరంతర కృషి ఉపాధ్యాయులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి ఏశమల్ల నాగయ్య టీ. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సీపీఐ శత వార్షికోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలి

- జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ - చండూరు



భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు నిర్వహించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవాల సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం సత్యం పిలుపునిచ్చారు. మంగళవారంమండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయం మాధగోని నరసింహ భవనంలో నిర్వహించిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి ఎన్నో నిర్బంధాలను అధిగమించి దోపిడి లేని వ్యవస్థ కోసం సమ సమాజ స్థాపన కోసం పోరాటాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టుదేనని గుర్తు చేశారు. శత వార్షికోత్సవాల సందర్భంగా డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్ జి లేజీ మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంపిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు, అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు, మండల కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, బరిగల వెంకటేష్, దోటి వెంకన్న, గంటా రమేష్, బండమీది వెంకన్న, సి హెచ్ ఉషయ్య, ఇరిగి సంజీవ పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా

- అనారోగ్యం తో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత చెక్కు అందజేత
- అన్ని రకాలుగా అండగా నిలుస్తామని భరోసా .
- ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవ తెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్మూడ్ రిజర్వ్ విభాగం లో పనిచేస్తూ అనారోగ్య కారణంగా మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ రతన్ లాల్ కుటుంబ సభ్యులు అయిన కుమారుడికి రెండు లక్షల రూపాయలు అందజేసి జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ పరామర్శించి, మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

ఆర్మూడ్ రిజర్వ్ కానిస్టేబుళ్ల కు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి

పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి జిల్లా ఎస్పీ

జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మూడ్ రిజర్వడ్ విభాగంలో పనిచేస్తున్న ఎనిమిది మంది కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ తన కార్యాలయంలో పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సంతోష్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, సోమయ్య , సిబ్బంది పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

నవతెలంగాణ- నాంపల్లి

జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాల నుండి 5 గంటల 15 నిమిషాల వరకు ప్రతిరోజు ఒక సబ్జెక్టు వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని మండలంలోని ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 100శృాతం 10 జీపీఏ సాధించే విధంగా విద్యార్థులను తయారుచయడమే తమ లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు.

గర్భిణులు పౌష్టికహారం తీసుకోవాలి

నవతెలంగాణ - శాలిగౌరారం

గర్భిణులు పౌష్టికహారం తీసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని మండల ఆయుర్వేదిక్ డాక్టర్ వాసంతి అన్నారు.శాలిగౌరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 14 వ వారం గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వాసంతి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ పుష్టికరమైన ఆహారం తీసుకొని డాక్టర్ల సలహాలు పాటించాలన్నారు .ఈ కార్యక్రమం లో పౌష్టికాహర దాతలు మక్క దానయ్య, బుచ్చిరాములు, సత్తయ్య పిహెచ్ ఎన్ రాములమ్మ,సూపర్ వైజర్లు దయామణి,మరియా,లయన్ క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ,ప్రతినిధులు దామెర్ల శ్రీనివాస్,గుండ్ల రామ్మూర్తి ఎఎన్ఎం లు, ఆశా వర్కర్లు వివిధ గ్రామాల గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

పద్మశాలి నంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ -మిర్యాలగూడ రూరల్



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి నంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పట్టణానికి చెందిన రాపోలు వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. మంగళవారం హైద్రాబాద్‌లో నిర్వహించిన నంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ నందర్భంగా రాపోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన నంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాట్ రాజ్‌కుమార్‌కు, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్‌కు, మిర్యాలగూడ వద్యశాలి నంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో వద్యశాలీలు ఎదుర్కొంటున్న నమన్యల వరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పెద్దయ్య

నవతెలంగాణ- కట్టంగూర్

తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా మండలంలోని పిట్టంపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కట్టెబోయిన పెద్దయ్య ఎంపికయ్యారు. ఈనెల 2న హైదరాబాద్ జరిగిన పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం ఎన్నికల్లో ఆయన రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులుగా పామనగుండ్ల పంచాయతీ కార్యదర్శి తేలుసూరి జయసుధ ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు,మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతిలు అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్ రెడ్డి, శ్రీను, అశోక్,వెంకటేశ్వర్లు, సురేష్, రేణుక,భవాని, యామిని, సిబ్బంది వాణి, లక్ష్మణ్ ,శేఖర్ పాల్గొన్నారు.



నేడు పెద్దవూర మండలంలో ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ -పెద్దవూర

మండల కేంద్రం లో నేడు స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పర్యటించనున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకట్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. .ఉదయం 10 గంటలకు మండల కేంద్రం లోని సబ్ మార్కెట్ యార్డు లో ధాన్యం కొనుగోలు కేద్రంను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. 11గంటలకు మండలం లోని సిరసనగండ్ల డ్యామ్ సైట్ లో చేప పిల్లలను వదలనున్నట్టు తెలిపారు.

టీఎఫ్‌టీ విధానం కొనసాగించాలని వినతి

నవతెలంగాణ-రాజపేట

టీఎఫ్‌టీ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ మండలంలోని కుర్రారం గ్రామానికి చెందిన గీత కార్మికులు మంగళవారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ శబ్దం సైదులుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురుగీత కార్మికులు మాట్లాడుతూ గీత వృత్తిపై ఆధారపడకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, స్థానికంగా లేనివారు, ఇతర వ్యాపారంలో ఉన్న గౌడ కులస్తులు, టిఎఫ్టి లేనివారు వృత్తిపై జీవించే కుటుంబాలను ఇబ్బందులు పెట్టే కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నుండి టీఎస్పీ పొందుతున్న గీత కార్మికులు పెన్షన్ కూడా లబ్దిపొందుతున్నారని, తాము టిఎఫ్టి విధానంలోనే కొనసాగుతామని పేర్కొన్నారు. స్పందించిన ఎక్సైజ్ సూపరింటెండెంట్ పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో కృతజ్ఞతలు చెబుతూ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సైదులును శాలువాతో సత్కరించారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో పాండవుల ప్రభాకర్, బసవరాజ్, సుమన్, పోశెట్టి, సురేష్, బాలయ్య, స్వామి, దశరథ, రవీందర్, సోమలింగం, లక్ష్మణ్, శ్రీనివాసులు, వెంకటేశం యాదగిరి, దశరథ, రమేష్, స్వామి,బాలయ్య, లక్ష్మీనారాయణ, బసవయ్య తదితరులు ఉన్నారు.

సీపీఐ వంద సంవత్సరాల వేడుకలను జయప్రదం చేయండి

నవతెలంగాణ -దేవరకొండ



సీపీఐ 100 సంవత్సరాల వేడుకలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ దేవరకొండ నియోజకవర్గం మండలాల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశ స్వాతంత్రం కోసం జరిగిన పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అగ్రభాగనా నిలబడిందని ,ప్రజల కోసం పోరాటాలు ,త్యాగాలు చేసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న కమ్యూనిస్టు పార్టీ ఈ సంవత్సరం డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాల్లో అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున 100 సంవత్సరాల వేడుకలు జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు . డిసెంబర్ 26న వాడవాడల ఎర్రజెండా ఎగురవేసి ప్రదర్శనలు బహిరంగ సభలు సమావేశాలు నిర్వహించాలన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా సహాయకార్యదర్శి పల్ల దేవేందర్ రెడ్డి, బొడ్డుపల్లి వెంకటరమణ ,గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి రామావత్ అంజయ్య నాయక్, ఎండి మైనుద్దీన్, దీప సుదర్శన్ రెడ్డి, ఎస్. కనకాచారి ,తూమ్ బుచ్చిరెడ్డి, పోలే వెంకటయ్య ,గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, బొమ్మ అచ్చయ్య, జయరాములు, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, విజయేందర్ రెడ్డి, శైలేష్, పాండురంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

యూఎస్‌ఎఫ్‌ఐ జాతీయ మహాసభల కరపత్రాల విడుదల చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- దేవరకొండ



యూఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభల కరపత్రాలను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల కోసం యూఎస్ఎఫ్ఐ ముందుండి సమస్యల పరిష్కారం చేసే విధంగా ఉండాలని సూచించారు. జాతీయ కో కన్వీనర్ వంగూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుఎస్ఎఫ్ఐ మొట్టమొదటి అఖిల భారత మహాసభలు 2024 డిసెంబర్ 14,15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అధ్యయనం ఐక్యత పోరాటం అనే నినాదంతో ముందు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ , రాష్ట్ర సహాయ కార్యదర్శి కలమూరి పరుశురాం, పట్టణ అధ్యక్షులు సౌభాన్, అడేపు వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

10 న స్కై బాబా సాహిత్యం , ఆచరణ పై చర్చ

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

బహుజన సాహిత్య సామాజిక ఉద్యమం లో క్రియాశీల పాత్ర పోషిస్తున్న స్కైబాబా తన 30 ఏళ్ళ సాహిత్య ఉద్యమ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 10వ తేదీన సాయంత్రం 5 గంటలకు నుండి స్కై బాబా సాహిత్యం అచరణ పై చర్చ నిర్వహించనున్నట్టు నిర్వాహకులు కవి బండారు శంకర్, మోత్కూరు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డా. సంగిశెట్టి శ్రీనివాస్, డా. పసునూరి రవీందర్ హాజరుకానున్నట్టు తెలిపారు. సంపాదకత్వం లో వెలువడిన స్కై ఏ30 పుస్తక ఆవిష్కరణ చేయనున్నట్టు తెలిపారు.

నేటి సర్వేకి సర్వం సిద్ధం.. బాధ్యులకు మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-పాలకీడు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సర్వే కార్యక్రమం నేటి నుండి మండలంలో ప్రారంభం కానుంది. మంగళవారం ఈ కార్యక్రమానికి సంబంధించి తహసీల్దార్ కమలాకర్ అధ్యక్షతన, గుడుగుంట్ల పాలెం రైతు వేదికలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సర్వేలో పాల్గొనే 22 మంది ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు మెటీరియల్ పంపిణీ చేశారు. నేటి నుండి నవంబర్ 18 వరకు జరిగే ఈ సర్వే కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు 15 మంది పంచాయతీ కార్యదర్శులు, నలుగురు అంగన్వాడీలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఇద్దరు, ఐదుగురు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆరుగురు వివో ఏలు, ఏడుగురు సూపర్వైజర్లతో కలిపి మొత్తం 62 మంది 13 రోజులపాటు ఈ సర్వే లో పాల్గొంటారు. ఒక్కో ఉపాధ్యాయుడు ఆయా సిబ్బంది సహకారంతో, మొత్తంగా 150 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంటుంది. సమగ్రంగా, క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వేను పూర్తి చేయాలని అధికారులు సూచించారు. ఈ సర్వేలో జిల్లా స్థాయిలో మండలానికి మొదటి స్థానం దక్కే లాగా సిబ్బంది పనిచేయాలని తహసిల్దార్, మండల విద్యాధికారి వింజమూరు కాటయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ షేక్ యూసుఫ్, కొండా బాలకృష్ణ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల పట్ల ప్రభుత్వ మొండి వైఖర్ని నిరసిస్తూ నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పెన్షనర్ల పట్ట ప్రభుత్వ మొండివైఖర్ని నిరసిస్తూ ఆలేరు మండలకేంద్రంలో మంగళవారం టీపీఆర్పీఏ ఆధ్వర్యంలో సభ్యులు , ఎస్టీఓ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలిపారు.ఎస్టీఓ కట్టా శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమములో యాదాద్రి భువనగిరి జిల్లా టిపిఆర్పిఏ ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, జిల్లా కార్యదర్శి వీసం యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు గుండు జగన్మోహన్, మొగుళ్ల సుధాకర్రెడ్డి, జి .రామచంద్రయ్య , ఆనందం, భారతమ్మక్రిస్టఫర్ , కార్యాలయ సిబ్బంది గురునాథం, సుజాత, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం ఉండేలా చూడాలి

నవతెలంగాణ-రాజపేట

ఫొటో,వీడియో గ్రాఫర్ల ఐక్యత, సహకారంలో జిల్లా అసోసియేషన్ కృషి వెలకట్టలేనిదని, సమస్యల పరిష్కారంలో కూడా, ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలకు పూర్తిస్థాయిలో కృషి చేయాలని ఫొటో,వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ మండలఅధ్యక్షులు బీర్రు శ్రీనివాసులు కోరారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్ల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫొటో,వీడియో గ్రాఫర్ల వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందుల్లో కోరుకుపోతున్నాయన్నారు. ప్రభుత్వం తరఫున చేయూతనిచ్చే విధంగా జిల్లా పాలకవర్గం నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండలంలోని పలువురు ఫొటో,వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ సహకారంతో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని ధాన్యం కొనుగోలుకేంద్రాల నుండి రైతుల విక్రయించిన ధాన్యాన్ని ప్రత్యేక వాహనాలలో వేగంగా తరలిస్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మెన్ డైరెక్టర్ల పర్యవేక్షణలో ఇబ్బందులు లేకుండా జరుగుతున్నాయని కాంగ్రెస్ మండల యువజన విభాగ అధ్యక్షులు ఇంజ నరేష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొన్ని పార్టీలు సోషల్ మీడియాలో కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

నత్తనడకన సాగుతున్న ధాన్యం కొనుగోళ్లు

నవతెలంగాణ-బొమ్మలరామారం

ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అస్పష్ట వైఖరి కారణంగా అటు మిల్లర్లు, ఇటు రైతులు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్రెడ్డి అన్నారు. బొమ్మలరామారం మండలంలోని జిల్లా కిషన్ మోర్చా పార్టీ పిలుపుమేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు చిమ్ముల రవీందర్రెడ్డి, నాయకులు ఎల్లగౌడ్, రవీందర్రెడ్డి,గోపాల్గౌడ్, ఈశ్వర్గౌడ్, యువమోర్చా గుర్రం ప్రవీణ్రెడ్డి, చీర గణేష్, గుర్రం ప్రవీణ్ రెడ్డి, గోపాల్, బాలరాజ్, సతీష్యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థి హక్కుల కోసం పోరాడిన చంద్రశేఖర ప్రసాద్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

విద్యార్థి హక్కుల కోసం జంపాల చంద్రశేఖర ప్రసాద్ పోరాడారని పీడీఎస్యూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు గడ్డం నాగరాజు, బెజడి కుమార్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం ఎస్సార్ జూనియర్ కళాశాలలో జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50వవర్ధంతని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన సమావేశానికి రాచకొండ ఉదయ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కమటం రమేష్, పీడీఎస్యూ మాజీ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, సాత్విక శ్రావణి రమ్య కల్పన దివ్య నరేష్ కృష్ణ అరుణ్ రాజు కిరణ్ విప్లవ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-రాజపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నప్పటికీ యాదాద్రి భువనగిరి జిల్లాలో, రాజపేట మండలంలో ఏ ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగుని ఉప్పలయ్యగౌడ్ ఆరోపించారు. మంగళవారం ఆయన రాజపేటలో విలేకర్లతో మాట్లాడారు.రఘునాథపురంతో పాటు అదనంగా కొన్ని మండలాల ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, రోడ్ల నిర్మాణాలు చేపట్టలేదని, బ్రిడ్జి నిర్మాణాలు చేపడతామని చెప్పి టెండర్లు అయిన పనులు కూడా ప్రారంభించడం లేదని వివరించారు. బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పెద్దలు యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రేవంత్‌రెడ్డి సర్కార్ దమనకాండ కొనసాగిస్తుంది



- **అక్రమకేసులతో బీఆర్ఎస్ కార్యకర్తలపై వేధింపులు**
- **ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్**

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

రేవంత్‌రెడ్డి సర్కార్ దమనకాండ కొనసాగిస్తుందని, బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, అసాంఘిక రేవంత్‌రెడ్డికి అలవాటేనని, ఆయనలాగా అందరూ ఉంటారు అనుకోవడం పొరపాటని, రాష్ట్రానికి పట్టిన శని రేవంత్‌రెడ్డి అని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. మొన్న మాజీ మంత్రి కేటీఆర్ బావమరిది గృహప్రవేశం పార్టీ చేసుకుంటే కూడా రేవంత్ విషం చిమ్మాడని, నా సొంతూరిలో నేను వ్యవసాయ క్షేత్రంలో ఇండ్లు నిర్మిస్తుంటే నా పైన కూడా పోలీసుల చేత నోటీస్ ఇప్పించాడని ఆరోపించారు.పాలన చేతగాక పోలీసులను అడ్డం పెట్టుకొని దౌర్జన్యం చేస్తుండని, రైతుల ధాన్యం కొనే దిక్కులేదని, పెంచుతామని పెన్షన్లకు దిక్కులేదని ఎద్దేవా చేశారు. 6 గ్యారంటీల అమలకు దిక్కు లేదని, పాదయాత్రలు అంటూ, మూసీ సుందరీకరణ అంటూ రేవంత్‌రెడ్డి ఫోజులిస్తున్నాడని విమర్శించారు.రాష్ట్రంలో రైతులు చచ్చిపోతుంటే రేవంత్‌రెడ్డికి పట్టదన్నారు.గురుకులాలు సర్వనాశనం అయ్యాయన్నారు..విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆయనకు పట్టడం లేదన్నారు.ఇక జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అల్ప సంతోషి అని అన్నారు.ఏతుల మంత్రిగా ఆయన పెరు పడ్డాడు..అన్నదాతలు ఆగం అవుతుంటే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎక్కడకు పోయిండని ఎద్దేవా చేశారు. జిల్లాలో పాలను పడకేసిందని, ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ జోలికొస్తే మాడి మస్సై పోతావని హెచ్చరించారు.ఈ సమావేశంలో మాజీ రైతు సమితి నాయకులు కొలుపుల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మెన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీ నారాయణగౌడ్, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి,ఓం ప్రకాష్,జిల్లా నాయకులు కుతాడి సురేష్, వాళ్లపు విజయ్,గాజుల నవీన్‌గౌడ్, బాతుక అశోక్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని బాలెంల ఐకేపీ ద్వారా నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు లేకుండా కేంద్రంలో సదుపాయాలు కల్పించాలన్నారు. రహదారులపై ఎట్టి పరిస్థితుల్లో ధాన్యాన్ని ఆరబెట్టవద్దని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలన్నారు. సన్న ధాన్యానికి ప్రభుత్వం అందించే రూ.500 బోనస్‌ను పొందాలన్నారు. ఆయన వెంట డీఆర్డీఏపీడీ అప్పారావు, ఏపీడీ సురేష్, డీఎస్‌వో, ఎమ్మార్వో శ్యాంసుందర్ రెడ్డి, డీటీ నాగలక్ష్మి, ఏపీఎం వెంకయ్య, సీసీలు, సిబ్బంది ఉన్నారు.

ఫీజులు పెంచాలనే ఆలోచనను వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ వార్షిక ఫీజులను వంద శాతం పెంచాలనే ఇంటర్ బోర్డు ఆలోచన వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు.బొమ్మలరామారం మండలం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల,జూనియర్ కళాశాలలో సభ్యత్వ క్యాంపియన్ నిర్వహించారు. అనంతరం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం మార్చిలో నిర్వహించే పరీక్షలు కొరకు ఫీజును వందశాతం పెంచాలని ఆలోచన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రూ.500 ఉన్న ఫీజును రూ.1500 లేదా రూ.1400 వరకు పెంచాలనే ఆలో చనతో ఇంటర్‌బోర్డు ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపడాన్ని పునారాలోచన చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి జగన్‌నాయక్, మండల నాయకులు వెంకటేష్, భరత్, శ్రీకాంత్, మల్లేష్, మకబ్, రాకేష్, సంతోష్, కుమార్ పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందన

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

జిల్లాలో నిర్వహిస్తున్న పాఠశాల స్థాయి క్రీడల్లో శాస్త్ర పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి డివిజన్ స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో అండర్ 14, 17 ఖోఖో బాల, బాలికల విభాగంలో భానుతేజ, విక్రమ్‌లు ప్రతిభ కనబర్చగా చైర్మన్ మైనం చంద్రశేఖర్ పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. విద్యార్థులు డివిజన్ స్థాయి నుంచి జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

మండల స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీలు

సమయపాలన పాటించాలని ఆదేశాలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ మంగళవారం వివిధ శాఖలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయం ఈజీఎస్ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించేవారు పకడ్బందీగా సర్వే చేయాలని తెలిపారు. పాముకుంట ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం, స్కూల్ టాయిలెట్స్ నిర్వహణ పరిశీలించారు.పాఠశాల పనితీరు ఎంఈఓ చందా రమేష్ విధి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రేణిగుంట, రఘునాథపురం, బేగంపేట గ్రామాలలోని పీపీసీ సెంటర్లను తనిఖీ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో నాగవేణి, ఎంఈఓ చందా రమేష్, ఎంపీఓ కిషన్ ఉన్నారు.

సీపీఐ(ఎం) చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శిగా కరుణాకర్

నవతెలంగాణ-చౌటుప్పల్



సీపీఐ(ఎం) చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శిగా గోశిక కరుణాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ తెలిపారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని పీబీ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆ పార్టీ మున్సిపాలిటీ రెండో మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు.మున్సిపల్ కార్యదర్శితోపాటు మరో 14 మందిని కమిటీ సభ్యులుగా నియమించినట్టు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడారు.అర్హులైన పేదలందరికి రేషన్‌కార్డులు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు ఇవ్వాలని, మున్సిపాలిటీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలని, అసంపూర్తిగా ఉన్న మినీ ఇండోర్ స్టేడియాన్ని పూర్తిచేయాలని, చౌటుప్పల్ చెరువు, నాగులకుంటను పర్యాటక కేంద్రాలుగా మార్చాలని, తాళ్లసింగారం లింకురోడ్డును తారు రోడ్డుగా త్వరలో పూర్తిచేయాలని, స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, పరిశ్రమల నుండి వచ్చే కాలుష్యాన్ని అరికట్టాలని, గాంధీ పార్కును అభివృద్ధి చేయాలని ఉద్యమ కర్తవ్యాలతో మహాసభ తీర్మాణం చేసినట్టు తెలిపారు. మున్సిపల్ కమిటీ సభ్యులుగా ఎమ్‌డి.పాషా, బండారు నర్సింహా, దండ అరుణ్‌కుమార్, గోపగోని లక్ష్మణ్, ఆకుల ధర్మయ్య, అవ్వారు రామేశ్వరి, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్, ఎమ్‌డి.ఖయ్యుమ్, పర్నె ధర్మారెడ్డి, చింతకింది శారద, తొర్పునూరి మల్లేశ్, ఎమ్‌డి.రేష్మను ఎన్నుకున్నారు.

ఆదర్శ రైతుల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి

రైతుల యొక్క స్థితిగతులను తెలుసుకొని ఎప్పటికప్పుడు అధిక వ్యవసాయ ఉత్పత్తులు పెంచే విధంగా నూతన ఆదర్శ రైతుల కమిటీ కృషి చేయాలని టీపీసీసీ ఆహ్వానసభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ తెలిపారు. మంగళవారం బోనగిరి పట్టణ మండల నూతన ఆదర్శ రైతుల కమిటీని రైతులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆదర్శ రైతులను తీసుకొని రైతులకు మేలు చేసే నిర్ణయాలను తీసుకున్నారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆదర్శ రైతులను పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీ మేరకు నూతన కమిటీలు ఎంపిక జరుగుతుందన్నారు.ప్రభుత్వానికి రైతులకు అనుసంధానంగా ఈ కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీని శాలువాలతో సన్మానించారు.

ఆదర్శ రైతుల నూతన కమిటీ

అధ్యక్షుడిగా మొలుగు లక్ష్మయ్య ఉపాధ్యక్షురాలుగా ఒంగేటి నవనీత, ప్రధాన కార్యదర్శిగా కొండ సంధ్య, కార్యదర్శిగా మచ్చ భాస్కర్, కోశాధికారిగా కంచి లలిత, కార్యదర్శిగా బీస సంధ్య, కార్యవర్గ సభ్యులుగా రాంపల్లి చంద్రం, బండారు పోశయ్య, జానకిరామ్, గోపగోని మహేష్, మాటూర్ కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నకున్నారు.

రైతులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట రూరల్ పరిధిలో గల నేషనల్ హైవే, రోడ్లపై మరియు సర్వీస్ రోడ్లపై రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరపొయుట వలన వచ్చిపోయే వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నందున అట్టి విషయమై రైతులకు అవగాహన కల్పించుటకు వారికి అవహగాహన సదస్సు నిర్వహించారు. రైతులు వడ్లు రోడ్లపై ఆరబోసిన వారితో సూర్యాపేట రూరల్ సిఐ వై.సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎవరు కూడా రోడ్లపై ధాన్యాన్ని ఆర పొయవద్దని ఆర పోయుటవలన రైతులకు, వాహన దారులకు ప్రమాదాలు జరిగి మృతి చెందుతున్నారని ఆరబోసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



వాగులో పడి వ్యక్తి మృతి

● మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- దేవరకొండ

వాగులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి దేవరకొండ మండలం మర్రి చెట్టు తండా గ్రామపంచాయితీ పరిధిలోని బుడ్డోని తండాలో జరిగింది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... బుడ్డోని తండాకు చెందిన నేనావత్ నరియా నాయక్(54) తమ వ్యవసాయ పనులు పూర్తి చేసుకొని ఇంటికి బయలు దేరే సమయం లో వాగులో పడి మృతి చెందాడు. మర్రిచెట్టు తండా- బుడ్డోడు తండాల మధ్య వాగు ఉండడం ఎలాంటి రహదారి లేక పోవడం గత రెండు రోజుల క్రితం వచ్చిన వర్షానికి వాగు రావడంతో అది దాటే ప్రయత్నంలో నరియా మృతి మృతిచెందాడు. ఎన్ని ప్రభుత్వాలు మారినా బుడ్డ తండా గ్రామ ప్రజలకు రహదారి లేక వాగు దాటలేక ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వాపోయారు. వాగులో పడి నరియా నాయక్ మృతి చెందిన సంఘటన తెలుసుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకుంటుందన్నారు. బుడ్డ తండాకు రహదారిపై గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వాగులో రహదారి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీ జానీ యాదవ్, హనుమంతు వెంకటేష్ గౌడ్, సిరందాసు కృష్ణయ్య, హరికృష్ణ ,కుర్ర రామ్ సింగ్ నాయక్, దీప్లా నాయక్, అంజనేయులు, చిన్న నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు

● నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

నవతెలంగాణ- చిట్యాల

నకిరేకల్ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లినా ధాన్యం కొనుగోలు కేంద్రాలను అలంకారప్రాయంగా ఫొటోల కోసం ప్రారంభించారు తప్ప ధాన్యం కొనుగోలు చేయడం లేదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని పెదకాపర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి 33 రోజులు అవుతున్నా ఇప్పటివరకు ఒక గింజ ధాన్యం కూడా ప్రభుత్వం కొనలేదన్నారు . అనంతరం కలెక్టర్ డీసీఓ లతో ఆయన ఫోన్లో మాట్లాడి విషయం వివరించారు. డీసీఓ స్పందించి ఇంకో గంటలో కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా



విరమించారు. ఈ కార్యక్రమంలో కోలను వెంకటేష్, మర్ల రామ్ రెడ్డి, మర్రి జలంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరుమర్తి లింగయ్య నోరు అదుపులో పెట్టుకో

● కోమటిరెడ్డి రెడ్డి సోదరుల పుణ్యాన రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యావు

● జిల్లా ఉపాధ్యక్షులు అన్నె బోయిన సుధాకర్

నవతెలంగాణ-శాలిగౌరారం

భువనగిరి పార్లమెంట్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కు లేదని జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ మంగళవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. చామల కిరణ్ రెడ్డి జాతీయ స్థాయి నాయకులుగా రాణిస్తున్నారని అలాంటి లీడర్ని ఇష్టానుసారం మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కోమటిరెడ్డి సోదరుల పుణ్యమాని రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యి,2018 ఎన్నికల్లో ప్రజలు నిన్ను గెలిపిస్తే బీఆర్ఎస్ పార్టీ డబ్బు సంచులకు అమ్ముడు పోయిన మీరు మాట్లాడటం చాలా హాస్యాస్పదం అని అన్నారు.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ ప్రజలు చిత్తుగా ఓడించి ఇంటికి పంపిస్తే పిచ్చి లేసిన కుక్క లెక్కఅడ్డు అదుపు లేకుండా మాట్లాడుతున్నావని, ఇప్పటికైనా తన స్థాయి మరచి మసులుకోవాలని అన్నారు. లేకుంటే నకిరేకల్ తో పాటు భువనగిరి పార్లమెంట్ పరిధిలో తిరగవని ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాల పరిశీలన

నవతెలంగాణ-రాజపేట



కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు తప్పకుండా కొనుగోలుపత్రాలను అందజేయాలని రాజపేట మండల వ్యవసాయ అధికారిణి పద్మజ తెలిపారు. రాజపేట మండలంలోని బొందుగుల, రాజపేట గ్రామ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ,తహసిల్దార్ దామోదర్ ఇతర బృందంతో కలిసి మంగళవారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. తేమశాతం నిర్ధారించే మిషన్ పరిశీలించి తగు సూచనలు అందజేశారు. ధాన్యం తూకం చేసే మిషన్ సరిగా ఉందో లేదో ఆమె చెక్ చేశారు.ట్రక్ షీట్ తప్పకుండా ఇవ్వాలని, అందులో వివరాలు పూర్తిగా చేర్చాలని, బస్తాకు 40.600 గ్రా. ఉండాలని, బొందుగులలో తాలు వేరు చేసే అవసరమైన విన్నోవింగ్ ఫాన్స్ ఏర్పాటు చేశామన్నారు.వసరమైన గన్నీ బ్యాగులు,సుతిలి ఇతర వస్తువులు తప్పకుండా ఉండేట్లుగా చూసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఈఓలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విప్లవోద్యమ అమరులకు నివాళులు

నవతెలంగాణ-కోదాడటౌన్

అమరవీరుల వారోత్సవాల సందర్భంగా స్థానిక లాల్ బంగ్లాలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరులకు మంగళవారం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి పాల్గొని మాట్లాడారు. నవంబర్ నెలలోనే అనేకమంది పార్టీ ముఖ్య నాయకులు అమరత్వం చెందారని వారిలో పార్టీ అగ్ర నాయకులు పొట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, విద్యార్థి ఉద్యమ నాయకుడు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి లాంటివారు ఎమర్జెన్సీలో కాలంలో రాజ్యం చేతిలో హత్యగావించబడ్డారని అన్నారు. ప్రతిఘటన పోరాట నిర్మాత చంద్ర పుల్లారెడ్డి లాంటి వారు ఈ నెలలోనే అమరత్వం చెందారనిఅన్నారు. అట్లాగే ఈ జిల్లాలో జలగం జనార్దన్, అలుగుబెల్లి వెంకట నరసయ్య కాకి లక్ష్మారెడ్డి, వీసాల గోవిందు లాంటి అనేకమంది శ్రామిక జనం విముక్తికి సమరపు దారిలో తమ తుది శ్వాస వరకు పయనించారని వారి ఆశయాల సాధన కోసం పీడిత ప్రజల పక్షాన సాగే ప్రజా ఉద్యమాలలో ముందు భాగాన నిలబడటమే ఆ అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి వక్కవంతుల నరసింహారావు, ఏ ఐ కే ఎం ఎస్ నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, కామల్ల రవి, విజయ్, రవితేజ పాల్గొన్నారు.





ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని నిరసన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతూ మండలకేంద్రంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, నంద గంగేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం రెవెన్యూ అధికారికి రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటికారి కృష్ణ, అధికార ప్రతినిధి దశరథ ,కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు తోట మల్లయ్య, ఉపాధ్యక్షులు మాసపేట రాజు, కాంతి రవి ప్రధాన కార్యదర్శి కల్లెపు రాజు, మధు వెంకటేష్,సతీష్ ,శ్రీకాంత్ , నాగరాజు, శంకర్, పరుశరాములు, శివ పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ మండలం టేకులగూడెం , వల్లభాపురం, ఓగోడు, నోముల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం తహసిల్దార్ జమీరుద్దీన్ పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతులకు అన్ని సదుపాయాలు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రికార్డులను జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మాసాయిపేట విద్యార్థిని ఎంపిక

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో ఆలేరు లో జరిగినటువంటి కబడ్డీ పోటీల ఎంపికలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాయిపేటకు చెందిన వల్లపు ఇందు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈనెల 7, 8,9వ తేదీలలో మాదాపూర్ గ్రామం, తుర్కపల్లి మండలం, యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి 68వ కబడ్డీ పోటీలలో అండర్ 14 బాలికల విభాగంలో ఆమె పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.మల్లికార్జున, వ్యాయామఉపాధ్యాయులు టి.చంద్రశేఖర్, ఉపాధ్యాయబృందం ఇందును అభినందించారు.

వాసవి క్లబ్స్ ప్రాంతీయ సమ్మేళనం

నవ తెలంగాణ -నకిరేకల్

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 104 రీజియన్ పరిధిలోని అన్ని క్లబ్బుల ప్రాంతీయ సమ్మేళనం ను నకిరేకల్ పట్టణంలోని గుడిపాటి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథం శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పరిశీలకురాలు బ్రహ్మదేవర పద్మ దేవరశెట్టి విజయలక్ష్మి దేవరశెట్టి సత్యనారాయణ, వాసవి క్లబ్ కపుల్స్ అధ్యక్షులు గుండా నరేందర్ కరుణ, కార్యదర్శి వీరవల్లి రఘునాథ్ , రాధ కవిత, కోశాధికారి బచ్చు శ్రీనివాస్ శ్రీదేవి, వాసవి క్లబ్ నకిరేకల్ అధ్యక్షులు ఉప్పల శివకృష్ణ, కార్యదర్శి గుడిపాటి రవి, కోశాధికారి వజ్రపు సంతోష్ కుమార్, ప్రణీత, అధ్యక్షురాలు వాడకట్టు రాధిక కందగట్ల భవాని, శిరివిరాల శ్రీలత పాల్గొన్నారు.

సదర్ సమ్మేళనం పోస్టరావిష్కరణ

నవతెలంగాణ -చిట్యాల

ఈ నెల 10న నల్గొండ పట్టణంలో జరిగే సధర్ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని ,చిన్నశ్రీశైలం యాదవ్ ను ఆహ్వానిస్తూ వాల్ పోస్టర్ ను మంగళవారం మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంగం అధ్యక్షులు మేకల యాదన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కన్నబోయిన సైదులు, పరమేష్, సాగర్ల నాగరాజు, తాటికొండ సత్యనారాయణ పాల్గొన్నారు.

వెంకయ్య మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-కోదాడరూరల్

పాలడుగు వెంకయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మాజీ వార్డు మెంబర్ పాలడుగు వెంకయ్య పార్థీవ దేహానికి పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డితో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఇర్ల నరసింహారెడ్డి, ఇర్ల నరోత్తం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రఫీ, మాజీ వార్డ్ మెంబర్ దానియేలు, రాజారావు, శ్రీను, కుక్క డప్పు సైదులు, నాగరాజు ఉన్నారు.

నివాళులర్పించిన కర్నాటి లింగారెడ్డి

నవతెలంగాణ -పెద్దవూర



మండలంలోని సంగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల సత్యం రెడ్డి అనారోగ్యం తో మంగళవారం మృతి చెందారు.ఆయన మృతదేహాన్ని జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుంటకవెంకటరెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. సంతాపం ప్రకటించిన వారిలో పెద్దవూర మండల పార్టీ అధ్యక్షులు పబ్బు గిరి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకన్న,కాంగ్రెస్ నాయకులు ఉపేందర్ రెడ్డి, పీఏసీ ఎస్ డైరెక్టర్ పాల్తీ శ్రీనివాస్‌ఉన్నారు.

అబ్బాస్ మృతికి సంతాపం

నవతెలంగాణ- చిట్యాల



చిట్యాల లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఎండి అబ్బాస్(80) అనారోగ్యంతో మంగళశారం మరణించారు. ఆయన మృతదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అబ్బాస్ చిట్యాల లో లారీ డ్రైవర్స్,హమాలీ లో సమ్మె సమయంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.